ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888


పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం RNI No:/2023/87888
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు , జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -309 | పేజీలు - 8 వెల - 03/- | మంగళవారం 24 ఫిబ్రవరి 2026

# స్థానిక ఎన్నికల కంటే ముందే
# బీసీ రిజర్వేషన్లు

## బీసీ రిజర్వేషన్లపై సీఎం చంద్రబాబు కీలక ప్రకటన



**సామాజిక సమానత్వం కోసమే కూటమి ప్రభుత్వం కృషి**

**అసమానతలు తగ్గించడానికే 'పీ4' అనే కొత్త విధానం**

**2047 నాటికి తలసరి ఆదాయం రూ.54 లక్షలకు పెంచడమే లక్ష్యం**

అమరావతి,**ఫిబ్రవరి 23, (రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రంలో సామాజిక సమానత్వం సాధించడం కోసమే కూటమి ప్రభుత్వం అహర్నిశలూ కృషి చేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రజల్లో ఆర్థిక అసమానతలు తగ్గించి, జనాభా ప్రాతిపదికన అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఆయన ఉద్ఘాటించారు. సోమవారం నాడు శాసనసభలో బడ్జెట్‌లోని సంక్షేమ శాఖల కేటాయింపులపై జరిగిన చర్చలో ఆయన ప్రసంగించారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ, 'సూపర్ సిక్స్' హామీలను 'సూపర్ హిట్' చేసి చూపించామని, ఇది ఎన్డీయే ప్రభుత్వ ఘనత అని అన్నారు. ఆటో డ్రైవర్లు, మత్స్యకారులు, చేనేత కార్మికుల వంటి అన్ని వర్గాలకు అదనపు సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని వివరించారు.

బీసీల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రబాబు పునరుద్ఘాటించారు. "గత ప్రభుత్వం బీసీల రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించింది. ఆ రిజర్వేషన్లను తిరిగి 34 శాతానికి పెంచేందుకు వన్ మ్యాన్ కమిషన్‌ను ఏర్పాటు చేశాం. స్థానిక సంస్థల ఎన్నికలు జరిగేలోపే రిజర్వేషన్లు పెంచి అమలు చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలా ప్రయత్నిస్తోంది. బీసీల రక్షణ కోసం ఒక ప్రత్యేక చట్టం



# సుబ్రహ్మణ్యస్వామికి సుప్రీంలో చుక్కెదురు

**ఏకసభ్య కమిషన్ విచారణపై పిటిషన్ కొట్టివేత**

**కల్తీ నెయ్యి వ్యవహారంలో దర్యాప్తునకు మార్గమం సుగమం**

న్యూఢిల్లీ**ఫిబ్రవరి 23, (రిపబ్లిక్ న్యూస్):** మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. తిరుమలకు కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారంపై ఏపీ ప్రభుత్వం ఏకసభ్య కమిషన్‌ను నియమించడాన్ని సవాల్ చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ ఓవర్ లాపింగ్ కిందకు రాదని.. పరిపాలనాపరమైన లోపాల గుర్తింపునకు ఏర్పాటు చేసిందని సీజేఐ ధర్మాసనం పేర్కొంది. కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారంపై దర్యాప్తు కోసం 2లో...

# ఐపీఎస్ సునీల్ నాయక్ అరెస్ట్

**రఘురామకృష్ణరాజును కస్టోడియల్ టార్చర్ కేసు**

అమరావతి,**ఫిబ్రవరి 23, (రిపబ్లిక్ న్యూస్):** రఘురామకృష్ణరాజును కస్టోడియల్ టార్చర్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి ఎంపీ,



# ప్రభుత్వ వైఫల్యమే కారణం.

**. కల్తీ పాల ఘటనపై జగన్ ఫైర్**

**రాజమండ్రిలో కల్తీ పాలతో నలుగురి మృతి!**

**ఈ ఘటనపై మాజీ సీఎం జగన్ తీవ్ర దిగ్భ్రాంతి**

అమరావతి,**ఫిబ్రవరి 23, (రిపబ్లిక్ న్యూస్):** రాజమండ్రిలో కల్తీ పాలు సేవించి నలుగురు మృతి చెందిన ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ సంఘటనపై మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపిన ఆయన, ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.




# జైళ్ల సంస్కరణల బిల్లుకు ఆమోదం

**: ఖైదీలకు క్షమాభిక్షపై హోంమంత్రి కీలక ప్రకటన!**

**ఏకగ్రీవంగా ఆమోదించిన ఏపీ అసెంబ్లీ**

**జైళ్లను సంస్కరణాలయాలుగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమన్న అనిత**

అమరావతి,**ఫిబ్రవరి 23, (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జైళ్లలో మగ్గుతున్న ఖైదీల జీవితాల్లో వెలుగులు నింపే దిశగా కూటమి ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఈరోజు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల 8వ రోజున రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత 'జైళ్లు, సంస్కరణల చట్టం సవరణ బిల్లు'ను ప్రవేశపెట్టగా, సభ దీనికి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది.



# ఎల్ అండ్ టి నుంచి
# మెట్రో పూర్తి స్వాధీనం

## తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయాలు

**హైదరాబాద్,ఫిబ్రవరి 23, (రిపబ్లిక్ న్యూస్):** : హైదరాబాద్ మెట్రో రైలును ఎల్ అండ్ టీ నుంచి పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని తెలంగాణ క్యాబినెట్ నిర్ణయించింది. ఇప్పటికే దీనిపై ప్రకటన విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం.. స్వాధీనం చేసుకునే పక్రియను పర్యవేక్షించడానికి మంత్రి వర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలోని ఈ కమిటీలో.. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు సభ్యులుగా ఉంటారు.. ఇకపోతే మార్చి 16 నుంచి తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగనున్నాయి. 30 వరకు ఈ సమావేశాలు జరుగుతాయి. తొలిరోజు ఉభయ సభలను ఉద్దేశించిన గవర్నర్ ప్రసంగం ఉంటుంది. 20న బడ్జెట్ ప్రవే శ పెడతారు..**మిగతాది** 2లో...



# రాజమండ్రిలో పాలకల్తీతో కిడ్నీ ఫెయిల్యూర్

**ఇప్పటికే నలుగురు మృతి..**

**మరో నలుగురి పరిస్థితి విషమం**

**పాలవ్యాపారి గణేశ్ అరెస్ట్..**

**రాజమహేంద్రవరంఫిబ్రవరి 23, (రిపబ్లిక్ న్యూస్):** రాజమహేంద్రవరంలో కిడ్నీ సమస్యలతో ఆస్పత్రుల్లో చేరిన వారిలో మరో ఇద్దరు మృతిచెందారు. దీంతో మృతుల సంఖ్య నాలుగుకు చేరింది. చికిత్స పొందుతూ లాలాచెరువు చౌడేశ్వరినగర్‌కు చెందిన ఎన్.శేషగిరిరావు (72), రాధా కృష్ణమూర్తి (74) సోమవారం ఉదయం చనిపోయారు. మరో నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. వీరంతా పాలు కల్తీ కావడంతో మిగతాది 2లో...




# దిగుమతులపై సుంకాల విధింపు నిలిపివేత

**సుప్రీం తీర్పుతో దారికొచ్చిన ప్రభుత్వం**

**మంగళవారం నుంచి నిలిపివేస్తున్నట్లు వెల్లడి**

**అమెరికా కస్టమ్స్ శాఖ ప్రకటన విడుదల**

వాషింగ్టన్,**ఫిబ్రవరి 23, (రిపబ్లిక్ న్యూస్):** దిగుమతులపై సుంకాల విధింపును మంగళవారం నుంచీ నిలిపి వేయనున్నామని అమెరికా కస్టమ్స్ శాఖ తాజాగా ఒక ప్రకటనలో తెలిపింది. ఆర్థిక ఎమర్జెన్సీ పేరిట ట్రంప్ ప్రభుత్వం విధిస్తున్న సుంకాలు చెల్లవంటూ అమెరికా సుప్రీం కోర్టు ఇటీవల తీర్పునిచ్చిన నేపథ్యంలో యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్స్ ప్రొటెక్షన్ శాఖ ఈ ప్రకటన విడుదల చేసింది.**మిగతాది** 2లో...



# పనితీరు ఆధారంగా ఉద్యోగులకు వెయిటేజ్...

**ఉత్తమ పనితీరు కనబరిచే వారికి అభినందన లేఖలు పంపాలని సీఎం ఆదేశం**


**రెవెన్యూ శాఖకు ఉన్న చెడ్డపేరు పోవాలి,**

**ఫ్రెష్ లుక్ తీసుకురావాలని దిశానిర్దేశం**

**ఆసుపత్రుల్లో డాక్టర్ల కొరత లేకుండా చూడాలని, పారిశుద్ధ్యంపై దృష్టి పెట్టాలని సూచన**

**టెక్నాలజీ ఆధారిత సేవలపై ప్రజలకు అవగాహన**

ప్రభుత్వ యంత్రాంగంలో జవాబుదారీతనం పెంచడంతో పాటు, ఉద్యోగుల్లో నూతనోత్సాహం నింపే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై ఉద్యోగుల పనితీరు ఆధారంగా వారికి వెయిటేజ్ ఇవ్వాలని, ఉత్తమ పనితీరు కనబరిచే వారిని గుర్తించి ప్రభుత్వం తరఫున అభినందన లేఖలు పంపాలని ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత సులభతరం చేయడమే లక్ష్యంగా సోమవారం ఆర్టీజీఎస్ నుంచి వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.



# స్థానిక సంస్థల ఎన్నికల కంటే ముందే బీసీ రిజర్వేషన్లు

(మొదటి పేజీ తరువాయి

తీసుకురావడానికి కేబినెట్ సబ్ కమిటీని కూడా ఏర్పాటు చేశాం" అని సభకు హామీ ఇచ్చారు.బీసీల్లోని కొన్ని వర్గాలను ఎస్సీ, ఎస్టీల్లో చేర్చాలన్న డిమాండ్లపై ఇప్పటికే కేంద్రానికి బిల్లులు పంపామని, వాటిని ఫాలోఅప్ చేస్తున్నామని తెలిపారు.రాష్ట్ర బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు గతంలో కంటే అధికంగా నిధులు కేటాయించామని ముఖ్యమంత్రి తెలిపారు. "ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రూ.3.32 లక్షల కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టాం. ఇందులో కేటాయించిన నిధులను ఆయా వర్గాలకే ఖర్చు చేసేలా చిత్తశుద్ధితో పనిచేస్తాం. కేవలం సంక్షేమ పథకాలు ఇవ్వడమే కాకుండా, ప్రతి వర్గాన్ని ఆర్థికంగా బలోపేతం చేసేందుకే ఈ కేటాయింపులు జరిపాం. ప్రజల ఆదాయాలు పెంచి, వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే మా లక్ష్యం. 'స్వర్ణాంధ్ర విజన్ 2047'లో భాగంగా, ప్రస్తుతం రూ.3 లక్షలుగా ఉన్న రాష్ట్ర తలసరి ఆదాయాన్ని 2047 నాటికి రూ.54 లక్షలకు పెంచే నిర్దిష్ట లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం" అని చంద్రబాబు అన్నారు. చౌక దుకాణాల ద్వారా సరుకుల పంపిణీలో టెక్నాలజీని ఉపయోగించి పారదర్శకతను పెంచుతున్నామని ఆయన వెల్లడించారు. గతంలో పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానంతో రోడ్లు, విమానాశ్రయాలు వంటి మౌలిక వసతులు కల్పించి సంపద సృష్టించినా, ఆర్థిక అసమానతలు తగ్గలేదని సీఎం అభిప్రాయపడ్డారు. ఈ తారతమ్యాలను రూపుమాపేందుకే 'పీ4' అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. "మా దృష్టి అంతా భావితరాలపైనే ఉంది. అంగన్‌వాడీల నుంచి రెసిడెన్షియల్ పాఠశాలల వరకు విద్యావ్యవస్థను బలోపేతం చేస్తున్నాం. ఆర్థికంగా వెనుకబడిన వారిని ఆదుకోవడానికి 'పీ4' కంటే మెరుగైన కార్యక్రమం ఉండదు. ఈ విధానంలో భాగంగా 10 లక్షల బంగారు కుటుంబాలను లక్ష మంది మార్గదర్శకులు దత్తత తీసుకుని వారిని ముందుకు నడిపిస్తారు. 2047 నాటికి భారతదేశం 'వికసిత్ భారత్'గా రూపాంతరం చెందేసరికి రాష్ట్రంలో అసమానతలు ఉండకూడదన్నదే మా సంకల్పం" అని ఆయన వివరించారు.

తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే 1996-97లో తొలిసారి ఎస్సీ వర్గీకరణ చేసి సామాజిక న్యాయం చేశామని, కానీ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు దాన్ని కాపాడలేకపోయాయని చంద్రబాబు గుర్తుచేశారు. గిరిజనుల కోసం తీసుకొచ్చిన జీవో నంబర్ 3ని కూడా గత పాలకులు నిర్వీర్యం చేయడంతో సుప్రీంకోర్టు దాన్ని కొట్టివేసిందని అన్నారు. అందరికీ ఆమోదయోగ్యమైన రీతిలో జీవో 3పై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని, దీనిపై ఇప్పటికే ఫీడ్‌బ్యాక్ సేకరిస్తున్నామని వెల్లడించారు. మైనారిటీలకు రక్షణ కల్పించడంతో పాటు మౌజన్‌లు, ఇమామ్‌లకు గౌరవ వేతనం అందిస్తున్నామని తెలిపారు. మహిళల సాధికారతకు ఎన్టీఆర్ హయాం నుంచే ప్రాధాన్యత ఇస్తున్నామని, అగ్రవర్ణాల్లోని పేదలను కూడా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. త్వరలో కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకుని 'ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు' అందిస్తామని, 'సంజీవని' పథకం ద్వారా పేదలకు ఆర్థిక వెసులుబాటు కల్పిస్తామని ప్రకటించారు.

# దిగుమతులపై సుంకాల విధింపు నిలిపివేత

(మొదటి పేజీ తరువాయి

ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకనమిక్ పవర్స్ చట్టం కింద సుంకాల వసూళ్లను నిలిపివేస్తున్నట్టు తెలిపింది. అమెరికా కాలమానం ప్రకారం, మంగళవారం అర్ధరాత్రి 12.01 నుంచి ఇది అమల్లోకి వస్తుందని పేర్కొంది.సుప్రీం కోర్టు తీర్పు వెలువడిన మూడు రోజులకు కస్టమ్స్ శాఖ ఈ ప్రకటన విడుదల చేసింది. వెంటనే సుంకాల వసూలును ఎందుకు నిలిపివేయలేదో చెప్పలేదు. ఇప్పటివరకూ వసూలు చేసిన సుంకాల డబ్బును రీఫండ్ చేయడంపై కూడా క్లారిటీ ఇవ్వలేదు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దిగుమతులపై కొత్తగా 10 శాతం కనీస సుంకాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా దాన్ని 15 శాతానికి పెంచారు. ఐఈఈపీఏ చట్టానికి బదులు వాణిజ్య చట్టం-1974లోని సెక్షన్ 122 కింద సర్‌చార్జ్ పేరిట ఈ సుంకాలకు తెరతీశారు. అయితే, అమెరికా చట్టసభల అనుమతి లేనిదే వీటిని కూడా 150 రోజులకు మించి పొడిగించే అవకాశం లేదు. ఇక జాతీయ భద్రత పేరిట స్టీల్, అల్యూమినియం, సెమీకండక్టర్స్, ఆటో రంగాలపై గతంలో విధించిన సుంకాలనూ ట్రంప్ కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో శాశ్వత ప్రాతిపదికన సుంకాలు విధించేందుకు మార్గాలను అన్వేషించాలని వాణిజ్య విభాగానికి ఆయన సూచించినట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇకపోతే సుంకాల విధింపు చెల్లదంటూ అమెరికా సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో ట్రంప్ ప్రభుత్వానికి కొత్త చిక్కులు మొదలయ్యాయి. సుంకాల వల్ల ఇప్పటివరకూ అధిక ధరలు చెల్లించిన అమెరికన్ కస్టమర్లు తమకు రీఫండ్స్ కావాలని పట్టుబడుతున్నారు. ఈ జాబితాలో ట్రంప్ రాజకీయ ప్రత్యర్థులతో పాటు కార్పొరేట్ కంపెనీలు కూడా ఉన్నాయి. అయితే, ఈ ప్రక్రియ అంత సులభం కాదని అక్కడి నిపుణులు చెబుతున్నారు.తాను విధించిన సుంకాల భారం విదేశీ ఎగుమతిదారులపై తప్ప సామాన్య అమెరికన్లు, అమెరికా దిగుమతి దారులపై లేదని ట్రంప్ ఇప్పటివరకూ చెబుతూ వచ్చారు. అయితే, ఆయన రాజకీయ ప్రత్యర్థులు మాత్రం ఈ వాదనతో మొదటి నుంచీ విభేదిస్తున్నారు. అధిక సుంకాల భారాన్ని సామాన్య అమెరికన్లే భరించాల్సి వచ్చిందని మండిపడేవారు. ఇక సుప్రీం తీర్పు తరువాత ఇల్లినాయ్ రాష్ట్ర గవర్నర్ సుంకాల రీఫండ్స్ కోరుతూ ట్రంప్‌నకు బిల్లులు పంపించారు. సుంకాల కారణంగా తమ రాష్ట్రం 9 బిలియన్ డాలర్లు అధికంగా చెల్లించాల్సి వచ్చిందని అన్నారు. తమ రాష్ట్రంలోని ఒక్కో కుటుంబంపై సగటున 1,700 డాలర్ల అదనపు భారం పడిందని అన్నారు. ఇక కార్పొరేట్ కంపెనీలు కూడా రీఫండ్స్‌కు సిద్ధమవుతున్నాయి. కాస్ట్‌కో, రెవ్లాన్ వంటి పలు సంస్థలు ఇప్పటికే కేసులు దాఖలు చేశాయి. ఇప్పటివరకూ ట్రంప్ ప్రభుత్వం సుంకాల పేరిట 133 బిలియన్‌ల నుంచి 175 బిలియన్ డాలర్ల మేర వసూలు చేసి ఉంటుందని అమెరికా వర్గాలు భావిస్తున్నాయి. సుంకాల డబ్బులో ఎంతో కొంత తిరిగిస్తామని ట్రంప్ వర్గం ఇప్పటికే పలుమార్లు తెలిపింది. అయితే, ఇది అంత ఆషామాషీ వ్యవహారం కాదని అక్కడి నిపుణులు చెబుతున్నారు. సామాన్య ప్రజలకు నేరుగా రీఫండ్స్ అందే అవకాశాలు తక్కువని ట్రెజరీ సెక్రెటరీ స్కాట్ బెస్సెంట్ కూడా పేర్కొన్నారు. రీఫండ్స్‌లో అధికభాగం దిగుమతిదారులు, అమెరికన్ కంపెనీలకే వెళుతుందని చెబుతున్నారు. విదేశీ ఉత్పత్తుల దిగుమతి సమయంలో వీరే కస్టమ్స్ శాఖకు నేరుగా సుంకాల రూపంలో అధిక ధరలను చెల్లించారని వివరిస్తున్నారు. రీఫండ్స్ ప్రక్రియ కూడా సంక్లిష్టంగా ఉంటుందని ఇప్పటికే జస్టిస్ ఏమీ కోనీ బేరెట్, జస్టిస్ బ్రెట్ కేవనా హెచ్చరించారు. ఈ విషయంలో కోర్టు కేసులు కొలిక్కి వచ్చేసరికి రెండు నుంచి నాలుగేళ్ల సమయం పడుతుందని ట్రంప్ కూడా ఇటీవల ఓ సందర్భంలో స్వయంగా అంగీకరించారు. వేల కొద్ది దిగుమతిదారుల రిఫండ్స్ అభ్యర్థనలను పరిశీలించడం కస్టమ్స్ శాఖకూ భారంగా మారుతుందని అంటున్నారు. ఇక అంతర్జాతీయ స్థాయిలో కూడా ట్రంప్ సర్కారు పలు కేసులు ఎదుర్కోవాల్సి వస్తుందని వాణిజ్య నిపుణులు చెబుతున్నారు. న్యూయార్క్ ఫెడ్, జేపీ మోర్గన్, కీల్ ఇన్‌స్టిట్యూ?ట్ అంచనా ప్రకారం, కస్టమ్స్ శాఖ వసూలు చేసిన సుంకాల్లో 90 నుంచి 96 శాతం అమెరికన్ల జేబుల్లోంచే వెళ్లాయి. భారత్, చైనా, మెక్సికో లాంటి దేశాలు తమ ఉత్పత్తుల ధరల తగ్గింపు రూపంలో 4-10 శాతం మాత్రమే సుంకాల భారాన్ని భరించాయి.

# ఎల్ అండ్ టి నుంచి మెట్రో పూర్తి స్వాధీనం

(మొదటి పేజీ తరువాయి

దీనికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇకపోతే మెట్రోకు సంబంధించ గత ఏడాది సూత్రప్రాయంగా జరిగిన ఒప్పందంలో రూ.2 వేల కోట్ల ఈక్విటీని ఏకమొత్తంగా ఎల్‌అండ్‌టీకి చెల్లించేలా.. రూ.13 వేల కోట్ల రుణాలను ప్రభుత్వం బదలాయించుకునేలా అవగాహనకొచ్చిన సంగతి తెలిసిందే. ఆ తర్వాతే స్వాధీన ప్రక్రియ మొదలైంది. మెట్రో ఆస్తులు, వాటి విలువను ఐడీబీఐ క్యాపిటల్.. రైళ్లు, ట్రాక్‌లు, సిగ్నలింగ్ వ్యవస్థ వంటి సాంకేతిక అంశాలపై డీఎంఆర్‌సీ మదింపు చేసి ప్రాథమిక నివేదికలిచ్చాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులతో సీఎం చర్చించారు. హైదరాబాద్ మెట్రోపై తెలంగాణ క్యాబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం హైదరాబాద్ మెట్రోని నిర్వహిస్తున్న ఎల్‌అండ్‌టీ నుంచి పూర్తిగా ప్రభుత్వాధీనంలోకి తీసుకునేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం ప్రకారం మార్చి 31వ తేదీలోపు మెట్రోను పూర్తిగా స్వాధీనం చేసుకునేలా ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. ఈ టేకోవర్ మొత్తం విలువ సుమారు రూ.15,000 కోట్లుగా అంచనా వేసింది. ఇందులో మెట్రోపై ఉన్న అప్పులు రూ.13,000 కోట్లు కాగా, ఎల్ అండ్‌టీ సంస్థ ఈక్విటీ వాటా రూ.2,000 కోట్లుగా ఉంది. మెట్రో రెండో దశ విస్తరణకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వాలంటే మొదటి దశ పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో ఉండాలని కేంద్ర ప్రభుత్వం షరతు విధించింది. ఈ నేపథ్యంలోనే మెట్రోను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకునే నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ నిర్ణయంతో హైదరాబాద్ మెట్రో విస్తరణకు మార్గం సుగమం కానుంది. నగరంలో రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడే అవకాశం ఉంది. ప్రభుత్వ ఆధీనంలోకి మెట్రో వచ్చిన తర్వాత.. మెట్రో విస్తరణ వేగవంతం అవుతుంది. ప్రయాణికులకు మరిన్ని సౌకర్యాలు కల్పించే అవకాశం ఉంటుంది. రవాణా వ్యవస్థపై ప్రభుత్వానికి పూర్తి నియంత్రణ ఉంటుంది. భవిష్యత్ ప్రాజెక్టులకు కేంద్ర సహాయం పొందడం సులభం అవుతుంది. ఇది నగర అభివృద్ధికి కీలక నిర్ణయంగా భావిస్తోంది. ఇకపోతే ఈ సమావేశంలో రాష్ట్ర పురోగతికి సంబంధించి పలు సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. వైద్య విధాన పరిషత్‌లో మార్పులు , భూ కేటాయింపులపై కేబినెట్ ముద్ర వేసింది. రాష్ట్రంలోని వైద్య రంగంలో కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. 'తెలంగాణ వైద్య విధాన పరిషత్' పేరును ఇకపై 'డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్'గా మారుస్తూ కేబినెట్ ఆమోదం తెలిపింది.

# పనితీరు ఆధారంగా ఉద్యోగులకు వెయిటేజ్...

(మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ఉద్యోగుల పనితీరును ప్రోత్సహించే ఈ నూతన విధానాన్ని ప్రకటించారు.క్షేత్రస్థాయిలో ప్రజల మన్ననలు పొందుతూ, అంకితభావంతో పనిచేస్తున్న సిబ్బందిని గుర్తించడం వల్ల వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని సీఎం అభిప్రాయపడ్డారు. పనితీరు సరిగా లేని వారిని గుర్తించి ప్రేరణ కల్పించడంతో పాటు, బాగా పనిచేస్తున్న వారిని ప్రశంసించడం ద్వారా ఉద్యోగుల్లో ఆరోగ్యకరమైన పోటీతత్వం పెరుగుతుందని ఉన్నతాధికారులు సైతం ఏకీభవించారు.

"ప్రతి నెలా ఉత్తమ పనితీరు కనబరిచే ఉద్యోగులను గుర్తించి, వారికి అభినందన లేఖలు పంపాలి. ఈ ప్రశంసలను వారి సర్వీస్ రికార్డులలో కూడా నమోదు చేయాలి. ఇది వారి కెరీర్‌కు దోహదపడుతుంది," అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ విధానం ప్రభుత్వ ఉద్యోగులను అభినందించడంలో ఒక కొత్త అధ్యాయమని, దీని ద్వారా పాలనలో మరింత సానుకూల మార్పు వస్తుందని అధికారులు పేర్కొన్నారు. వైద్యారోగ్యం, దేవదాయ శాఖల పనితీరుపై సమీక్షిస్తూ సీఎం పలు కీలక సూచనలు చేశారు. "ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి బోధనాసుపత్రుల వరకు అన్ని స్థాయిల్లో పారిశుధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. నిర్లక్ష్యంగా వ్యవహరించే ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలను బాధ్యులను చేయండి. పారిశుధ్యం, వైద్య పరికరాల నిర్వహణపై ఆసుపత్రుల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లకు పూర్తి బాధ్యత అప్పగించాలి. ఏ ఆస్పత్రిలోనూ వైద్యుల కొరత ఉండకూడదు. అవసరమైన చోట తక్షణం నియామకాలు చేపట్టేలా కలెక్టర్లతో సమన్వయం చేసుకోండి" అని వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే, దేవాలయాల్లో భక్తులకు సౌకర్యాలు మెరుగుపరచాలని, ఆధ్యాత్మిక వాతావరణం ఉండేలా చూడాలని దేవదాయ శాఖ అధికారులకు సూచించారు.

**రెవెన్యూకు ఫ్రెష్ లుక్.. టెక్నాలజీతో అవగాహన**

రెవెన్యూ శాఖ పనితీరుపై సీఎం చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. "రెవెన్యూ శాఖకు ఉన్న చెడ్డపేరు పోవాలి. గతంతో పోల్చుకుంటే స్పష్టమైన మార్పు కనిపించాలి. ఈ శాఖకు ఒక ఫ్రెష్ లుక్ తీసుకురావాల్సిన అవసరం ఉంది. రీ-సర్వేతో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించాలి. రెవెన్యూ సేవలను పూర్తిగా ఆటోమేషన్ పరిధిలోకి తెస్తాం. ఎవరైనా అవినీతికి పాల్పడితే ఏసీబీని రంగంలోకి దించాల్సి వస్తుంది. సరిగా పనిచేయని తహసీల్దార్లను పక్కనపెట్టే పరిస్థితి తెచ్చుకోవద్దు" అని హెచ్చరించారు.

# సుబ్రహ్మణ్యస్వామికి సుప్రీంకోర్టులో చుక్కెదురు

(మొదటి పేజీ తరువాయి

సుప్రీంకోర్టు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటుచేసినా దానికి అతీతంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక విచారణ కమిషన్,కమిటీని ఏర్పాటుచేయాలని ఈ నెల 3వ తేదీన జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించడాన్ని సవాలుచేస్తూ మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామి సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలుచేశారు. కల్తీ నెయ్యి వ్యవహారంపై దర్యాప్తు కోసం సుప్రీంకోర్టు ప్రత్యేక సిట్ ఏర్పాటుచేసినా దానికి అతీతంగా కార్యనిర్వాహక ఉత్తర్వుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిషన్/కమిటీని ఏర్పాటుచేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. సోమవారం సుబ్రహ్మణ్యస్వామి పిటిషన్‌ను కొట్టివేసింది.తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగం వ్యవహారంలో ఏక సభ్య కమిటీ ఏర్పాటుపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించిన ఏక సభ్య కమిటీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ అంశంపై సోమవారం విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం ఈ మేరకు తీర్పు వెలువరించింది. శ్రీవారి లడ్డూ వ్యవహారంపై సీబీఐ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) ఇచ్చిన నివేదికపై రిటైర్డ్ ఐఏఎస్ అధికారి దినేశ్ కుమార్ ఆధ్వర్యంలో ఏకసభ్య కమిటీని ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో బీజేపీ సీనియర్ నేత సుబ్రహ్మణ్య స్వామి పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలో ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ కేసులో ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ, సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రాతో సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. సిట్ నివేదికను పరిశీలించి.. పరిపాలనా లోపాలు, టెండర్ అవకతవకలు, బాధ్యులను గుర్తించడానికే ఈ కమిటీని నియమించినట్లు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లింది ప్రభుత్వం. అలాగే సీబీఐ సిట్ విచారణకు ఎలాంటి ఆటంకం ఉండదని స్పష్టం చేసింది. దీంతో కమిషన్ ఏర్పాటును సుప్రీం సమర్థించింది.

# అనాథ యువతకు ఉద్యోగాల కల్పన

(మొదటి పేజీ తరువాయి

గ్రౌండ్ హ్యాండ్లింగ్ వంటి కోర్సుల్లో దశల వారీగా శిక్షణ ఇవ్వనున్నాయి. శిక్షణ ద్వారా అనాథ యువతకు ప్రైవేట్, అంతర్జాతీయ స్థాయి విమానయాన సంస్థల్లో ఉద్యోగాలు కల్పించ నున్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని 2026 మార్చి నుంచి శంషాబాద్‌లోని జీఎంఆర్ ఏరో అకాడమీలో ప్రారంభించనున్నారు. ప్రభుత్వ సంరక్షణలో, శక్తి సదన్‌లో ఉంటున్న అనాథ యువతకు ఉద్యోగ అవకాశాల లక్ష్యంగా శిక్షణ ఇవ్వనున్నారు. పాలిటెక్నిక్ చదువుతున్న అనాథ అమ్మాయిలకు ఫిక్కి నిర్వాహకులు నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నారు. చదువుకునే కాలంలోనే ఇండ్రస్టీ ట్రైనింగ్, సాఫ్ట్ స్కిల్స్‌పై శిక్షణ ఇస్తారు. అంగన్వాడీ టీచర్లకు ప్రీ స్కూల్ ట్రైనింగ్ శిక్షణ కోసం అజీమ్ ప్రెమ్జీ యునివర్సిటీతో ఒప్పందం చేసుకున్నారు. అంగన్వాడీ టీచర్లకు ఇంగ్లిష్‌పై శిక్షణ, పాలన కేంద్రాల్లో చిన్నారులకు అందించాల్సిన సేవలపై శిక్షణని అజీమ్ ప్రెమ్జి యునివర్సిటీ ఇవ్వనుంది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. అనాథ పిల్లల సంరక్షరణ ప్రభుత్వ బాధ్యత అని వ్యాఖ్యానించారు. వారికి కేవలం ఆశ్రయం కాదని, భవిష్యత్తు కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. పరిశ్రమలతో భాగస్వామ్యం ద్వారా నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు కల్పించి వారిని స్వతహాగా ఎదిగేలా తీర్చిదిద్దడం తమ ప్రభుత్వ కర్తవ్యమని ఉద్ఘాటించారు. మహిళా సాధికారత, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి సృష్టి లక్ష్యాలతో రూపొందించిన ఈ కార్యక్రమం ప్రభుత్వం-పరిశ్రమల భాగస్వామ్యానికి ప్రతీకగా నిలుస్తోందని చెప్పుకొచ్చారు. సమగ్ర పునరావాసం, శిక్షణ, ఉపాధి కల్పనలో తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్య అనాథ పిల్లల జీవితాల్లో వెలుగులు నింపే మార్గదర్శక నిర్ణయంగా నిలవనుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# బీహార్‌లో ఐపీఎస్ అధికారిసునీల్ నాయక్ అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి

ప్రస్తుత ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజును కస్టడీలో వేధించినట్లు నమోదైన 'థర్డ్ డిగ్రీ' కేసులో కేసులో విచారణ ఎదుర్కొంటున్న ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్ ను బీహార్‌లో ఏపీ పోలీసులు అరెస్టు చేశారు. బీహార్ కేడర్‌కు చెందిన సునీల్ నాయక్.. వైసీపీ హయాంలో డిప్యూటేషన్‌పై సీఐడీలో పనిచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన బీహార్ వెళ్లిపోయారు. రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసులో సునీల్ పాత్రపై ఫిర్యాదు చేయడంతో విచారణకు రావాలని ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ప్రధాన నిందితుల్లో ఒకరైన సీనియర్ ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్‌ను ఆంధ్రప్రదేశ్ పోలీసులు బిహార్‌లోని పట్నాలో అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం బిహార్ రాష్ట్రంలో ఐజీగా విధులు నిర్వహిస్తున్న సునీల్ నాయక్‌ను పట్టుకునేందుకు ఏపీ పోలీసుల బృందం పట్నా వెళ్ళింది. గత కొంతకాలంగా ఈ కేసులో విచారణకు హాజరుకావాలని పలుమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ, ఆయన స్పందించకపోవడంతో పోలీసులు ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో సునీల్ నాయక్ ఏపీ సీఐడీలో ఐజీగా డిప్యుటేషన్‌పై పనిచేశారు. 2021లో రాజద్రోహం కేసులో తనను అరెస్టు చేసిన సమయంలో, సీఐడీ కస్టడీలో ఉండగా తనపై సునీల్ నాయక్ నేతృత్వంలో థర్డ్ డిగ్రీ ప్రయోగించారని రఘురామకృష్ణరాజు ఫిర్యాదు చేశారు. తన కాళ్లపై తీవ్రంగా కొట్టడం, మానసికంగా వేధించడం వంటి చర్యల్లో సునీల్ నాయక్ కీలక పాత్ర పోషించారని రఘురామ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. సునీల్ నాయక్‌ను అదుపులోకి తీసుకున్న వెంటనే ఏపీ పోలీసులు బిహార్ ప్రభుత్వానికి అధికారికంగా సమాచారం అందించారు. పట్నాలోని స్థానిక కోర్టులో ఆయనను హాజరుపరిచి ట్రాన్సిట్ వారెంట్ కోరారు. కోర్టు అనుమతి లభించడంతో ఇవాళ రాత్రికి ఆయనను విమానంలో లేదా రోడ్డు మార్గంలో గుంటూరుకు తీసుకువచ్చే అవకాశం ఉంది. ఈ అరెస్టుతో ఏపీలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. గత ప్రభుత్వ హయాంలో అత్యుత్సాహం ప్రదర్శించిన అధికారులపై కూటమి ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందనే సంకేతాలు ఈ ఘటనతో స్పష్టమవుతున్నాయి. ఈ కేసులో మరికొందరు ఉన్నతాధికారులు కూడా విచారణను ఎదుర్కొనే అవకాశం ఉన్నట్లు కనిపిస్తోంది.

# తెలంగాణలో జనసేన పార్టీ బలోపేతం

(మొదటి పేజీ తరువాయి

పవన్ కల్యాణ్ నిర్ణయించారు.ఈ నేపథ్యంలో తెలంగాణలో పార్టీని 'ఉద్యమి' సభ్యత్వ నమోదు కార్యక్రమం ద్వారా క్షేత్రస్థాయిలో బలంగా తీసుకెళ్లి, సంస్థాగతంగా బలోపేతం చేయడానికి జిల్లాలవారీగా కొంతమంది నాయకులకు ఇన్‌ఛార్జ్ బాధ్యతలను అప్పగించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నూతనంగా ఏర్పడిన మూడు కార్పొరేషన్‌లకు వేర్వేరు ఇన్‌ఛార్జులను నియమించారు.జనసేన పార్టీ ఉపాధ్యక్షులు బొంగునూరి మహేందర్, తెలంగాణ రాష్ట్ర ఇన్‌ఛార్జ్ నేమూరి శంకర్ గౌడ్, పార్టీ నాయకులు రాధారాం రాజలింగం, కావ్య మండపాక, శిరీష పొన్నూరి రాష్ట్రస్థాయిలో పర్యవేక్షిస్తారని ఆ ప్రకటనలో జనసేన పార్టీ తెలిపింది. ఆయా పార్లమెంట్ పరిధిలో సభ్యత్వ నమోదు కార్యక్రమాల బాధ్యతను రసువుకు నాయకులకు అప్పగించారు.

# రాజమండ్రిలో పాలకల్తీతో కిడ్నీ ఫెయిల్యూర్

(మొదటి పేజీ తరువాయి

మరణించారని తెలుస్తోంది. దీంతో పాలు పోసే వ్యక్తి గాణెళిశ్‌ను అరెస్ట్ చేశారు. పాలను పరీక్షలకు పంపారు. రాజమహేంద్రవరంలోని ఒకే ప్రాంతానికి చెందిన పలువురు కిడ్నీ వ్యాధి బారిన పడి ఆస్పత్రుల్లో చేరడంతో స్థానికంగా తీవ్ర కలకలం రేగిన సంగతి తెలిసిందే. లాలాచెరువు సమీపంలోని చౌడేశ్వరినగర్ పరిసర ప్రాంతాల్లో ఈ నెల 15 తర్వాతి నుంచి వాంతులవడం, మూత్రవిసర్జన కాకపోవడం, పొట్ట ఉబ్బడం తదితర సమస్యలతో ఒక్కొక్కరుగా 14 మంది ఆసుపత్రిలో చేరారు. వీరిలో భాగిశెట్టి కనకరత్నం (76), తాడి కృష్ణవేణి (75) ఇప్పటికే మృతిచెందారు. బాధితుల్లో ఎక్కువ మంది 60 ఏళ్లు పైబడినవారే కాగా 5 నెలల శిశువు, మూడేళ్ల బాలుడు కూడా ఉన్నారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అనారోగ్యానికి గురవడంతో వారు ఆదివారం అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఆసుపత్రుల పాలైన బాధితులందరికీ ఒకే వ్యక్తి పాలు పోస్తుండటంతో అక్కడే కల్తీ జరిగి ఉండొచ్చని వైద్యాధికారులు, బాధితులు పోలీసులకు తెలిపారు. శివరాత్రి రోజు పాలు, పెరుగు చేదుగా అనిపించాయని కొంతమంది బాధితులు చెప్పారు. కోరుకొండ మండలానికి చెందిన గణెళిష్ అనే వ్యాపారి వీరందరికీ పాలు పోస్తున్నట్లు గుర్తించడంతో పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. బాధితుల నుంచి సేకరించిన రక్త, మూత్ర నమూనాలను టాక్సికాలజీ పరీక్షకు పంపించారు. ఆ నమూనాల నివేదికలు రావాల్సి ఉంది.

# నా పేరుతో ఎలాంటి సంస్థలు లేవు: కెటిఆర్

**హైదరాబాద్,ఫిబ్రవరి 23, (రిపబ్లిక్ న్యూస్):** తన పేరుతో ఎలాంటి సంస్థలు లేవని, అలా సంస్థలు స్థాపించి కార్యకలాపాలు నిర్వహించేందుకు ఎలాంటి అనుమతులు లేవని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టంచేశారు. కొంతమంది 'కేటీఆర్ సేవా సమితి', 'కేటీఆర్ సేన' లాంటి పేర్లతో సంస్థలను ఏర్పాటు చేసి కార్యకలాపాలు చేపడుతున్నట్లు తెలిసిన నేపథ్యంలో ఆయన పైవిధంగా స్పందించారు. 'నా పేరుతో ఎలాంటి సంస్థలకు అనుమతి లేదు. అలాంటి ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లో ప్రోత్సహించబోం' అని కేటీఆర్ పేర్కొన్నారు. ఎవరైనా సేవా దృక్పథంతో పనిచేయాలనుకుంటే కచ్చితంగా భారత రాష్ట్ర సమితి పరిధిలోనే పనిచేయాల్సి ఉంటుందని స్పష్టంచేశారు.

# జైళ్ల సంస్కరణల బిల్లుకు ఆమోదం

(మొదటి పేజీ తరువాయి


ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి అనిత, జైళ్లను కేవలం శిక్షా కేంద్రాలుగా కాకుండా సంస్కరణాలయాలుగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. సత్ప్రవర్తన కలిగిన ఖైదీలకు క్షమాభిక్ష కల్పించే విషయంలో ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉందని, కేంద్రం నిర్దేశించిన చట్టాలకు అనుగుణంగా రాష్ట్రంలోనూ సంస్కరణలు అమలు చేస్తామని ఆమె ప్రకటించారు.

జైలు గోడల మధ్య కూడా మానవీయ విలువలు కాపాడాలన్న ఉద్దేశంతో మహిళా ఖైదీల పిల్లల కోసం ప్రత్యేకంగా అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వివరించారు. ఖైదీల నేరచరిత్ర, ప్రవర్తన ఆధారంగా వారిని కేటగిరీలుగా విభజించి, వారిలో మానసిక పరివర్తన తెచ్చేందుకు 'ఓపెన్ ఎయిర్ జైళ్ల'ను అందుబాటులోకి తెస్తామని వెల్లడించారు. ఖైదీలు జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత సమాజంలో గౌరవప్రదంగా జీవించేలా వ్యవసాయం మరియు ఇతర వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ ఇస్తామని, వారు చదువుకునేందుకు మరిన్ని అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ బిల్లుపై జరిగిన చర్చలో పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర పాల్గొని పలు కీలక సూచనలు చేశారు. జైళ్లలో సిబ్బంది కొరత, ముఖ్యంగా మహిళా సిబ్బంది లేకపోవడం వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను ఆయన సభ దృష్టికి తెచ్చారు. 60 ఏళ్లు దాటిన వృద్ధ ఖైదీలకు, చిన్న చిన్న కేసుల్లో ఇరుక్కున్న వారికి సత్ప్రవర్తన ప్రాతిపదికన క్షమాభిక్ష ప్రసాదించాలని ఆయన కోరారు. గత ప్రభుత్వ హయాంలో తాము కూడా జైలు అనుభవాలను చూశామని గుర్తు చేసుకుంటూ, ఖైదీలు విడుదలయ్యాక జనజీవన స్రవంతిలో కలిసేలా ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ వివరణ అనంతరం బిల్లు ఆమోదం పొందడంతో, త్వరలోనే వందలాది మంది ఖైదీల విముక్తికి మార్గం సుగమం కానుంది.

# మైనారిటీల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి

**వివక్ష లేని సమాజ నిర్మాణమే ధ్యేయం**
**రూ. 6090 కోట్లు బడ్జెట్ కేటాయింపు గర్వకారణం**
**ఎక్కువసార్లు మైనారిటీ బడ్జెట్ ప్రవేశపెట్టడం గౌరవంగా భావిస్తున్నాను**
**2026-2027 బడ్జెట్ చర్చలో మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రసంగం**
**గత ప్రభుత్వంలో నిలిపివేయబడిన పనుల పునరుద్ధరణకు చర్యలు**
**ఎమ్మెల్యేల వినతులను సీఎం దృష్టికి తీసుకువెళ్లి అదనపు నిధుల మంజూరుకు కృషి**

**అమరావతి, ఫిబ్రవరి 23 (రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రంలోని మైనారిటీల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖల మంత్రి ఎన్ ఎండి ఫరూక్ పేర్కొన్నారు. సోమవారం అసెంబ్లీ సమావేశంలో 2026–2027 బడ్జెట్ పై జరిగిన చర్చలో మంత్రి ఫరూక్ మాట్లాడారు. భిన్నత్వంలో ఏకత్వం మన బలం– సౌభ్రాతృత్వం, సమానత్వం, వివక్ష లేని సమాజ నిర్మాణమే మనందరి, మన నాయకుడు చంద్రబాబు ధ్యేయంగా కూటమి ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతున్నదని ఆయన అన్నారు. 2025–2026 ఆర్థిక సంవత్సరంలో మైనారిటీల సంక్షేమానికి రూ. 5434 కోట్లు కేటాయిస్తే, ఇందుకు అదనంగా రూ. 656 కోట్లు జత చేసి, మొత్తం రూ. 6090 కోట్లు భారీ మొత్తం తో 2026–2027 బడ్జెట్లో మైనారిటీలకు కేటాయించడం జరిగిందని అన్నారు. మైనారిటీ సబ్ ప్లాన్ ద్వారా రూ. 3133 కోట్లు, సంక్షేమ విభాగం ద్వారా రూ. 2957 కోట్లు ఖర్చు చేయనున్నామన్నారు. ఎన్టీఆర్ భరోసా కింద రూ. 1617 కోట్లు, ప్రధానమంత్రి జన వికాస్ కార్యక్రమం కింద రూ. 300 కోట్లు, ముస్లిం మైనారిటీల స్వయం ఉపాధి ఆర్థిక భరోసా రాయతీ రుణాలకు రూ. 183.90 కోట్లు, క్రైస్తవ మైనారిటీల స్వయం ఉపాధి ఆర్థిక భరోసా కోసం రూ. 21.20 కోట్లు, మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల వసతి గృహాల నిర్మాణం కోసం రూ. 20 కోట్లు కేటాయించామని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుండి హజ్ యాత్రకు వెళ్లే ప్రతి యాత్రికునికి రూ. లక్ష ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. గతంలో ఉర్దూ అకాడమీకి కేవలం రూ. లక్ష బడ్జెట్ మాత్రమే ఉండేదని, ఉర్దూ అకాడమీకి రూ. 7 కోట్లు కేటాయించామని, దీన్నిబట్టి మైనారిటీల సంక్షేమానికి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఎంత ప్రాధాన్యత ఇస్తున్నదో స్పష్టమవుతున్నదని అన్నారు.



ఉర్దూ ఘర్ కం షాదిఖానాల కోసం రూ. 2.85 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. అయితే వీటి నిర్మాణాల కోసం బడ్జెట్ పెంచాలని ఎమ్మెల్యేల నుంచి డిమాండ్ వస్తున్న దృష్ట్యా విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి నిధులు పెంచేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని ఇమాములు, మౌజన్ లకు రూ. 90 కోట్లు గౌరవ వేతనాలు, క్రైస్తవుల సంక్షేమం కోసం రూ. 115.50కోట్లు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు.

**మైనారిటీల సంక్షేమ ఆద్యులు ఎన్ టి ఆర్, చంద్రబాబు**
రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమం కోసం విప్లవాత్మకమైన పథకాలకు శ్రీకారం చుట్టిన ఘనత స్వర్గీయ ఎన్.టి.రామారావు దేనని, అప్పటినుండి ఇప్పటివరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో మైనారిటీ సంక్షేమ పథకాలు నిర్విఘ్నంగా కొనసాగుతున్నాయని, భారీగా బడ్జెట్ కేటాయింపులు జరుగుతున్నాయని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సభలో వెల్లడించారు. బడ్జెట్ కేటాయింపులపై చాలా ఏళ్ల తర్వాత డిమాండ్ల పైన సభలో చర్చ జరగడం శుభ పరిణామంగా అభివర్ణించారు.

**నిలిపివేయబడిన పనుల పునరుద్ధరణకు చర్యలు**
2018–2019 లో తాను మైనారిటీ మంత్రిగా ఉన్న సమయంలో రూ. 600 కోట్ల అంచనాలతో మసీదుల మరమ్మత్తులు, చర్చిల మరమ్మత్తులు, షాదిఖానాల నిర్మాణం కోసం చంద్రబాబు నిధులు మంజూరు చేయడం జరిగిందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఆ పనులన్నింటినీ పూర్తిగా నిలిపివేయడం జరిగిందన్నారు. రూ. 20 కోట్లతో గుంటూరులో నిర్మించతలపెట్టిన క్రిస్టియన్ భవన్, కడపలో హజ్ హౌస్ నిర్మాణాలను కూడా గత ప్రభుత్వం గాలికి వదిలేసిందని విమర్శించారు. వీటన్నింటినీ మళ్ళీ పునరుద్ధరించాలని ఎమ్మెల్యేలంతా అడుగుతున్నారని, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి నిధులు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

**ఎక్కువసార్లు మైనారిటీ బడ్జెట్ ప్రవేశపెట్టడం గౌరవంగా భావిస్తున్నా.. మంత్రి ఫరూక్**
రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమానికి అత్యధిక మొత్తంలో బడ్జెట్ కేటాయింపు జరగడం మైనారిటీగా ఎంతో గర్వపడుతున్నానని మంత్రి ఫరూక్ అన్నారు. ముఖ్యంగా ఎక్కువసార్లు మైనారిటీ బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం తనకు దక్కిందని, ఇది తెలుగుదేశం పార్టీ తనకు ఇచ్చిన గౌరవం,ప్రసాదంగా భావిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. ఆ సమయంలో స్పీకర్ అయ్యన్న పాత్రుడు జోక్యం చేసుకుని నీపైన బాధ్యత పెరిగిందనగా.. ముఖ్యమంత్రి ఇచ్చిన బాధ్యత తీరిందని, మన పట్ల ముఖ్యమంత్రికి ఉన్న ప్రేమ,ఆప్యాయత నిదర్శనమన్నారు. రూ. 2957 కోట్లతో ప్రతిపాదించిన 2026–2027 ఆర్థిక సంవత్సరపు మైనారిటీ బడ్జెట్ ను ఆమోదించాలని మంత్రిఫరూక్ సభాముఖంగా కోరారు.

# పశువుల పాకకు నిప్పు..
# గేదెలు సజీవ దహనం

**మంటల్లో చిక్కుకొని 8 గేదెలు మృతి, మరో 8 పశువులకు తీవ్ర గాయాలు**
**రూ. 10 లక్షల మేర ఆస్థి నష్టం**
**జీవనోపాధి కోల్పోయిన పాడి రైతు**
**గుండెలవిసేల రోధిస్తున్న బాధిత కుటుంబ సభ్యులు**



**బండిఆత్మకూరు, ఫిబ్రవరి 23 (రిపబ్లిక్ న్యూస్ ):-**
ప్రమాదవశాత్తు పశువుల పాకకు నిప్పంటుకొని ఎనిమిది పాడి గేదెలు సజీవ దహనమయ్యాయి.వాటితో పాటు మరో 8 పశువులు తీవ్రంగా గాయపడ్డాయి. వివరాలు ఇలా ఉన్నాయి. బండి ఆత్మకూరు మండలంలోని చిన్న దేవళాపురం గ్రామంలో సోమవారం తెల్లవారుజామున ప్రమాద వశాత్తు పశువులపాకకు నిప్పంటుకోవడంతో ఒక్కసారిగా మంటలు పశువుల పాకను చుట్టుముట్టాయి. దీంతో పాకలో ఉన్న పశువులు ఎగిసిపడుతున్న మంటల్లో చిక్కుకుని విలవిలలాడాయి. తమ ప్రాణాలను దక్కించుకునేందుకు పశువులు హార్త నాదాలు చేస్తూ అలసిపోయి..మంటల్లో కాలిపోయి.. చివరకు ఒకదానిపై ఒకటి పడి ఎనిమిది పాడి పశువులు అక్కడికక్కడే సజీవ దహనమయ్యాయి. వీటితో పాటు మరో ఎనిమిది పశువులు తీవ్ర గాయాల పాలయ్యాయి. ప్రమాదవశాత్తు జరిగిన ఈ ఘటనతో సజీవ దహనమైన పాడి పశువులు, కాలిన గాయాలతో మూగరోధన అనుభవిస్తున్న పశువులను చూసి స్థానికులు కంటతడి పెట్టుకున్నారు. అయితే తమకు జీవనాధారమైన పాడి పశువులు తమ కళ్ళముందే కాలిన గాయాలతో సజీవ దహనమై పశువుల పాకలో పడి ఉండడం చూసి బాధిత కుటుంబ సభ్యులు గుండెలవిశేల రోదిస్తున్నారు. ప్రమాదవశాత్తు జరిగిన ఈ అగ్ని ప్రమాదంతో సుమారు 10 లక్షల మేర ఆర్థిక నష్టం వాటిల్లిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. తమను ఎలాగైనా ప్రభుత్వం ఆదుకోవాలని వారు వేడుకుంటున్నారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు... గ్రామానికి చెందిన ట్రాక్టర్ మాబు అనే పాడి రైతు పశుపోషణే జీవనధారంగా చేసుకొని కుటుంబాన్ని పోషిస్తున్నారు. సుమారు 30 పశువులను మేపుకుంటూ వాటితో వచ్చిన కొద్దో గొప్పో ఆదాయంతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. దోమల బెడదతో పశువులను కాపాడుకునేందుకు వేసిన పొగ అందరూ గాఢ నిద్రలో ఉన్న సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగి పశువుల కొట్టానికి చుట్టు ముట్టాయని తెలిపారు. ఇది గమనించి స్థానికులు తేరుకొనీ స్పందించేలోపే జరగాల్సిన నష్టం పూర్తిగా జరిగిపోయింది. నాలుగు పశువులు సజీవ దహనమయ్యాయి. అప్పటికే మరో నాలుగు పశువులు పూర్తిగా కాలీపోయి వారి కళ్ళముందే మృతి చెందాయి. వీటితో పాటు మరో నాలుగు పశువులు ప్రాణాపాయస్థితిలో కొట్టుమిట్టాడుతున్నాయి. అలాగే మరో నాలుగు పశువులు తీవ్ర గాయాలతో అల్లాడుతున్నాయి. ఈ క్రమంలో విషయం తెలిసిన వెంటనే మండల వైద్యాధికారీ డాక్టర్ అనూష తమ సిబ్బందితో కలిసి గాయాల పాలైన పశువులకు చికిత్సనందించారు. విషయం తెలుసుకున్న విషయం తెలుసుకున్న మండల టిడిపి కన్వీనర్ ముమ్మడి నాగ కృష్ణారెడ్డి ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఈ క్రమంలో ఆయన శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. బాధితులకు అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. విషయం తెలుసుకున్న శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి బాధితులను ఫోనులో పరామర్శించి, అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆయన ఆదేశాల మేరకు మండల ఎంపిపి దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, మండల వైసీపీ అధ్యక్షులు బారెడ్డి విజయ భాస్కర్ రెడ్డిలు సంఘటన స్థలానికి చేరుకొని బాధితులను పరామర్శించారు.









# జిఐయస్ ఆధారంగా అనధికార నిర్మాణాలపై అకస్మిక తనిఖీలు

**క్రమబద్ధీకరించిన లేఔట్లలో మౌలిక సదుపాయాలపై దృష్టి కమిషనర్ పి. విశ్వనాథ్ ఆదేశాలు**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 23)**
కర్నూలు నగరంలో బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్ (బిపిఎస్) ద్వారా క్రమబద్ధీకరించుకోని అనధికార నిర్మాణాలపై భౌగోళిక సమాచార వ్యవస్థ (జియోగ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్‌జిఐయస్) వివరాల ఆధారంగా అకస్మిక తనిఖీలు నిర్వహించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ ఆదేశించారు.సోమవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా పట్టణ ప్రణాళిక అధికారులు, ప్లానింగ్ కార్యదర్శులతో ఎల్ఆర్ఎస్, బిపిఎస్ పథకాల అమలు పురోగతిపై కమిషనర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిఐయస్ వివరాల ఆధారంగా ప్రతి సచివాలయ పరిధిలో అనధికార నిర్మాణాలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేయాలని సూచించారు.బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు తమ పరిధిలో కనీసం 20 అక్రమ భవనాలను పరిశీలించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అక్రమ నిర్మాణాలపై నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేయాలని తెలిపారు. అవసరమైతే తాను కూడా అకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని స్పష్టం చేశారు.అదేవిధంగా అనధికార లేఅవుట్లను క్రమబద్ధీకరించుకున్న ప్లాట్లలో తాగునీరు, వీధి దీపాలు వంటి ప్రాథమిక సదుపాయాల కల్పనకు చర్యలు వేగవంతం చేయాలని కమిషనర్ పి. విశ్వనాథ్ అధికారులకు సూచించారు.



# బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తా : బివి సుబ్బారెడ్డి

**బనగానపల్లె ఫిబ్రవరి 23 రిపబ్లిక్ (న్యూస్)**
బనగానపల్లె నియోజకవర్గంలో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని బిజెపి పార్టీ సీనియర్ నాయకులు బివి సుబ్బారెడ్డి తెలిపారు.సోమవారం పట్టణంలోని నూతన బిజెపి కార్యాలయంలో ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేసే దిశగా ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు. పట్టణ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.అలాగే జియం థియేటర్ వద్ద ఉన్న ట్రాలీ ఆటో స్టాండ్ కార్మికుల సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఎన్నో సంవత్సరాలుగా ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న కార్మికులకు అన్యాయం జరగకూడదని, వారికి అనువైన స్థలాన్ని కేటాయించి జీవనోపాధి కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాలింగి రాముడు, వెంకటేశ్వర్లు, సుబ్బారాయుడు, శ్రీనివాసులు పాల్గొన్నారు.




# ధర్మవరంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ ఘనంగా



**ధర్మవరం, ఫిబ్రవరి 23 (రిపబ్లిక్ న్యూస్)**
ధర్మవరం పట్టణంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం సోమవారం ఆత్మీయ వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ, “కష్టకాలంలో ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్ద దిక్కు” అని పేర్కొన్నారు. గత ఇరవై నెలల్లో ధర్మవరం నియోజకవర్గానికి చెందిన 304 కుటుంబాలకు సుమారు రెండు కోట్ల ముప్పై లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించామని ఆయన వివరించారు. తాజాగా నాలుగు మండలాలు, పట్టణానికి చెందిన ఇరవై మంది లబ్ధిదారులకు పదిహేను లక్షల రూపాయల విలువైన చెక్కులు అందజేశారు. శ్రీరామ్ మాట్లాడుతూ, “ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు వైద్య చికిత్స కోసం ఇబ్బందులు పడకూడదన్నదే ప్రభుత్వ సంకల్పం. ఎన్టీఆర్ వైద్య సేవలు అందని పరిస్థితుల్లో ముఖ్యమంత్రి సహాయనిధి తక్షణ ఉపశమనం కలిగిస్తోంది” అని అన్నారు. ప్రతి చెక్కు వెనుక ఒక కుటుంబం కన్నీళ్లు, ఒక తల్లి బాధ, ఒక తండ్రి ఆందోళన దాగి ఉందని భావోద్వేగంగా తెలిపారు.లబ్ధిదారులు ఈ సాయం తమకు ప్రాణాధారంగా మారిందని పేర్కొంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు, పరిటాల శ్రీరామ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో పలు మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలు పరిష్కరించాలని వినతి

**బండి ఆత్మకూరు, ఫిబ్రవరి 23 (రిపబ్లిక్ న్యూస్):-**
బండి ఆత్మకూరు మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ చింత నాగేశ్వరరావు కోరారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆయన ఇతర బిజెపి నాయకులతో కలిసి తహసిల్దార్ పద్మావతికి ప్రజల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం సమర్పించారు. ముఖ్యంగా కొత్త పింఛన్ల కోసం ఎంతోమంది అర్హత కలిగిన వితంతువులు, వృద్ధులు, వికలాంగులు, ఎదురుచూస్తున్నారనీ తహసిల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. వారితో పాటు ఇంటి స్థలాల కోసం పేద ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు. వీరందరి సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట కిసాన్ మూర్ఛ జిల్లా నాయకులు బొమ్మ ధనుంజయ రెడ్డి, పార్టీ నాయకులు మేకల వెంకటనారాయణ, నాగరత్నం, మల్లేష్ తదితరులు ఉన్నారు.



## సీనియర్ పాత్రికేయుడు ఎస్ జేమ్స్ అకాలమరణం

# జర్నలిస్టు లోకానికి తీరని లోటు

### యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో పార్థివ దేహానికి ఘన నివాళులు






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 23)**
సీనియర్ పాత్రికేయుడు, నిత్యభాను మరియు స్వచ్ఛ ప్రభ ఎడిటర్ ఎస్ జేమ్స్ (45) అనారోగ్యంతో నగరంలోని అమీలియో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. ఆయన మరణవార్త తెలిసిన వెంటనే యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యు జె ఎఫ్) బృందం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యు జె ఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షులు నీలం సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు గిలిగిత్త విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జేమ్స్ స్వగృహానికి వెళ్లి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నంద్యాల జిల్లా ఆత్మకూరు నియోజకవర్గానికి చెందిన ఎస్. సంజీవ రాజు, సరోజమ్మ దంపతుల కుమారుడైన ఎస్ జేమ్స్ ఫోటో, వీడియో కెమెరామెన్‌గా పనిచేస్తూనే నిత్యభాను, స్వచ్ఛ ప్రభ పత్రికలను స్థాపించి అనేక మంది యువతను జర్నలిస్టులుగా తీర్చిదిద్దారని కొనియాడారు.
యు జె ఎఫ్ పిలుపు మేరకు ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో జేమ్స్ కీలక పాత్ర పోషించేవారని పేర్కొన్నారు. కల్లూరు మండలంలో జర్నలిస్టుల పిల్లలకు విద్యారాయితీ కల్పించేందుకు ఆయన నిరంతరం కృషి చేసినట్లు తెలిపారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యపై ప్రతి సమావేశంలో చిత్తశుద్ధితో పనిచేశారని గుర్తుచేశారు.
కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ అకాల మరణం చెందడం కర్నూలు జర్నలిస్టులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ జేమ్స్ ఆశయాల సాధనకు యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.
మరణించిన జేమ్స్‌కు భార్య జ్యోతి, కుమారుడు మను విశ్వాస్ రాజ్, కుమార్తె అక్షయ ఉన్నారు.
ఈ కార్యక్రమంలో యు జె ఎఫ్ జిల్లా కమిటీ నాయకులు వరప్రసాద్, మెట్రో మధు, వి విజయ్ కుమార్, సంధ్యా ప్రసాద్, వై వెంకటేశ్వర రెడ్డి, మధుసూదన్, మల్లికార్జున, లక్ష్మీనారాయణ, సాక్షి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## ఈ ఎన్ టి పీజీల ఓరియంటేషన్ కార్యక్రమం ప్రారంభం

### స్కిల్స్‌ను నిరంతరం అప్డేట్ చేసుకోవాలి - అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డా. కె. చిట్టి నరసమ్మ









**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 23)**
కర్నూలు మెడికల్ కాలేజీలో ఈ ఎన్ టి పీజీల కోసం నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, కాలేజీ ప్రిన్సిపల్ డా. కె. చిట్టి నరసమ్మ ఆదివారం ప్రారంభించారు. కాలేజీ స్కిల్ ల్యాబ్‌లో ఏఓఐఏపీ చాప్టర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య విద్యలో పీజీలు ఎప్పటికప్పుడు తమ నైపుణ్యాలను (స్కిల్స్) అభివృద్ధి చేసుకుంటూ నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సూచించారు. మానవ శరీరంలో చెవి, ముక్కు, గొంతు విభాగాలు అత్యంత ముఖ్యమైనవని, భవిష్యత్తులో ఈ విభాగానికి మరింత ప్రాధాన్యం పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుంచి సుమారు 55 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్యులు హాజరయ్యారు. కార్యక్రమంలో గెస్ట్ ఫ్యాకల్టీగా డా. జి.ఎస్.ఎన్. మూర్తి, డా. దుర్గ ప్రసాద్, ఏపీ స్టేట్ సర్జన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డా. బి. జయప్రకాశ్ రెడ్డి, కర్నూలు జిల్లా అధ్యక్షుడు డా. మహేంద్ర కుమార్, విభాగాధిపతి డా. హరికృష్ణ, డా. శివప్రసాద్ రెడ్డి, డా. మనీరుద్దీన్ అహమ్మద్, డా. బానుమూర్తి, డా. సి.వి. రావు తదితర సీనియర్ ఈ ఎన్ టి వైద్యులు పాల్గొన్నారు.

# రైతులతో రాజకీయ చెలగాటం వద్దు

### - బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డి



**బండి ఆత్మకూరు,**
**ఫిబ్రవరి 23,( రిపబ్లిక్ న్యూస్):-**
యూరియా పంపిణి విషయంలో కొందరు నాయకులు రాజకీయ చెలగాటం ఆడుతున్నారని నంద్యాల జిల్లా బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షుడు బిజ్జం సుబ్బారెడ్డి ఆరోపించారు. సోమవారం బండి ఆత్మకూరులో బిజ్జం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు సరిపడా యూరియా పంపిణీ చేస్తుందన్నారు. కానీ కొందరు నాయకులు యూరియా పంపిణీలో చేతివాటం ప్రదర్శిస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ఇదే అంశంపై ఏకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులకు యూరియా కొరత లేకుండా అందిస్తున్నట్లు ప్రకటించారని గుర్తు చేశారు. కానీ నంద్యాల జిల్లాలోనీ అనేక గ్రామాలలో యూరియా కొరత ఉందంటూ లేనిపోని రాద్ధాంతాలను సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. పల్లె ప్రాంతాలలో యూరియా కొరత ఏర్పడేందుకు కేంద్రంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమే కారణమని కొందరు స్వార్థ పరులు దుష్ప్రచారం చేయడం బాధాకరమన్నారు. ఇలాంటి సంఘటనలతో విపక్షపార్టీ నాయకులకు ప్రభుత్వాన్ని విమర్శించేలా అవకాశం ఇచ్చినట్లు అవుతుందని ఆయన అన్నారు. రైతుల అభ్యున్నతి కోసం ఎన్డీఏ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. వ్యవసాయ రంగ విధానాన్ని ప్రపంచంలోనే దిగ్గజంగా నిలబెట్టి భారతదేశాన్ని ప్రపంచ శక్తిగా మార్చాలన్న సంకల్పంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిరంతరం కృషి చేస్తున్నారని సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఇందుకు భిన్నంగా గ్రామాలలో జరుగుతున్న తీరును, రైతులను మభ్య పెట్టే విధంగా ఇక్కడి నాయకుల పరిస్థితి ఉందని దుయ్యబట్టారు. రైతుల పట్ల రాజకీయ కోణంతో కాకుండా సుహృద్భావధోరణితో తెలుగుదేశం పార్టీ నాయకులు వ్యవహరించాలని బిజ్జం సూచించారు. రైతులు బాగుంటేనే దేశం బాగుంటుందని ఆరుగాలం శ్రమించే రైతన్నకు భరోసాగా నిలిస్తేనే ప్రభుత్వాలకు మనుగడ ఉంటుందని లేదంటే గత వైసిపి ప్రభుత్వాల మాదిరి మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వము అంటూనే జిల్లాలోని చాలా నియోజకవర్గాల్లో నామినేటెడ్ పదవుల విషయంలో బిజెపి నాయకులకు ప్రాధాన్యత కల్పించడం లేదని అన్నారు. ఈ అంశాలన్నిటిని సద్విమర్శగా తీసుకొని లోటుపాట్లను సరిదిద్దుకోవాలని బిజ్జం సూచించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా నాయకులు చిరంజీవి రెడ్డి, సాయి దత్త, నాగేశ్వర్రెడ్డి, రామచంద్రారెడ్డి, శివారెడ్డి, మధు, బొమ్మిరెడ్డి శివరామిరెడ్డి, బాలరాజు, ధర్మారెడ్డి, వెంకటయ్య, మల్లికార్జున, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అందోల్ మండలం పంచాయతీరాజ్ ఎఇ పైన చర్యలు తీసుకోవాలి

**ఆందోల్ ప్రతినిధి ఫిబ్రవరి 23 రిపబ్లిక్ న్యూస్**
ఆందోల్ మండలంలో పంచాయతీరాజ్ ఏఈ గా బాధ్యత నిర్వహిస్తున్న కృష్ణ గత మూడు నెలల క్రితం పలు గ్రామాల కు ఎన్ని నిధులు మంజూరు అయినాయి అని సమాచార హక్కు చట్టం ద్వారా వివరణ కోరగా మొండి నిర్లక్ష్యంతో మూడు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు వివరణ ఇవ్వలేదు అంటే ఆయన ఒక అధికార లేకపోతే అధికార పార్టీకి వత్తాసుదారుడా లేకుంటే2005 సమాచార హక్కు చట్టం ప్రకారం ప్రైమ్ మినిస్టర్ నుంచి కింది స్థాయి ఉద్యోగి అయినా సరే సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేయకూడదని కఠిన చర్యలు ఉన్నాయి అయినా కూడా ఆందోల్ పంచాయతీరాజ్ ఏ ఈ అధికార పార్టీకి వత్తాసు పలుకుతూ అడిగిన సమాచారాన్ని తు తూ మంత్రంగా తీసేస్తూ ఆయనకు నచ్చిన వారికి ఆయనకు నచ్చిన పద్ధతిలో ఎస్టిమేషన్ వేసి పనులు జరిపిస్తా ఉన్నాడు అదే మా గ్రామంలో పాఠశాలకు బడ్జెట్ రిలీజ్ అయితే ఎంత బడ్జెట్ రిలీజ్ అయింది ఎంత ఖర్చు పెట్టారు లెక్కలు అడుగుతే మొత్తం వర్క్ చేసాము కొద్దిగా మిగిలింది అని చెప్పాడు 12 లక్షలు సాంక్షన్ ఉంటే ఇప్పటికే 80000 లక్షలు విడ్రా అయినట్టు ఆయన చెప్పడం జరిగింది ఒక్కసారి పాఠశాలకు వచ్చి జిల్లా కలెక్టర్ గారికి మా యొక్క విన్నపం లేదా డి ఈ గారికి మా యొక్క విన్నపం వచ్చిన బడ్జెట్లో ఎంత వర్క్ చేశారు ఎంత పని చేశారు ఎన్ని డబ్బులు ఖర్చు అయి నాయి ఎన్ని డబ్బులు విత్ డ్రా చేశారు వెంటనే ఉన్నతాధికారులు వచ్చి పాఠశాల పరిస్థితులను పర్యవేక్షణ చేసి ఇక్కడున్నటువంటి ఏఈ గారిపై తక్షణమే చర్యలు తీసుకొని తగు న్యాయం చేస్తారని కోరుకుంటున్నాం

## కేంద్ర మంత్రి కుమారస్వామిని కలిసిన ఎంపీ బస్తిపాటి నాగరాజు

### కర్నూలు విమానాశ్రయంలో స్వాగతం -జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు సహకారం కోరిన ఎంపీ



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 23)**
కేంద్ర భారీ పరిశ్రమలు మరియు ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామిని ఎంపీ బస్తిపాటి నాగరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనార్థం కర్నూలు ఎయిర్‌పోర్టుకు చేరుకున్న కేంద్ర మంత్రిని ఎంపీ నాగరాజు కలిసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయనను శాలువాతో సత్కరించిన ఎంపీ నాగరాజు, శ్రీ మల్లికార్జున భ్రమరాంబ స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో పరిశ్రమల స్థాపనకు కేంద్ర ప్రభుత్వం సహకరించాలని మంత్రి కుమారస్వామిని ఎంపీ నాగరాజు కోరారు. జిల్లా అభివృద్ధికి కేంద్రం నుంచి పూర్తి మద్దతు అందించాలని ఎంపీ విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

## కర్నూలులో న్యాయవాదుల ఆందోళన

### - సీఐపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

**న్యాయవాదుల రక్షణ చట్టం తక్షణ అమలు కోరుతూ కొండారెడ్డి బురుజు వద్ద మానవహారం, ధర్నా**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 23)**
న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తక్షణమే అమలు చేసి, కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ సీఐపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ న్యాయవాదులు సోమవారం కొండారెడ్డి బురుజు వద్ద మానవహారం, ధర్నా నిర్వహించారు. విధి నిర్వహణలో ఉన్న న్యాయవాది ఎం. పవన్ కుమార్‌పై అనుచితంగా ప్రవర్తించిన ఘటనను తీవ్రంగా ఖండిస్తూ పెద్ద ఎత్తున న్యాయవాదులు ఆందోళనకు దిగారు. సంబంధిత సీఐపై తక్షణ చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కర్నూలు బార్ అసోసియేషన్ అధ్యక్షులు చౌదరి, బాలు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రత

### ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలతో పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు






**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 23)**జిల్లావ్యాప్తంగా సోమవారం ప్రారంభమైన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ పటిష్ట భద్రత చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో ఉన్న పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీసులు పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద సీసీటీవీ కెమెరాల పనితీరును పర్యవేక్షిస్తూ నిరంతర నిఘా కొనసాగిస్తున్నారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా పరీక్షలు నిర్వహించే ప్రాంగణాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా, కాపీయింగ్ (మాల్‌ప్రాక్టీస్)కు ఆస్కారం లేకుండా పటిష్ట చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## గంగమ్మకు హుండీ ద్వారా రూ 59.35లక్షల ఆదాయం



**చౌడేపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 23 రిపబ్లిక్ న్యూస్** శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ కు హుండీ ద్వారారూ 59,35,839 ఆదాయం వచ్చినట్లు ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం తెలిపారు సోమవారం కొండపై జరిగిన లెక్కింపులో 45 రోజులకు గాను నగదు తో పాటు 38 గ్రాముల బంగారం, 155 గ్రాముల వెండి భక్తులు అమ్మవారికి కానుకుల రూపంలో సమర్పించారు. అన్నారు అదేవిధంగా రణభేరి గంగమ్మ ఆలయంలో గల హుండీ ద్వారా రూ 34,024లు అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన హుండీ ద్వారా రూ 13,495లు ఆదాయంగా సమకూరిందన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ చిట్టెమ్మ ,పోలీసు,దేవస్థానం అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో రైతు మృతి.



**ఓబులవారిపల్లి ఫిబ్రవరి 23 రిపబ్లిక్ న్యూస్.**
ఓబులవారిపల్లె మండలం చెన్నఓరంపాడు క్రాస్ రోడ్డు కడప చెన్నై రహదారి వద్ద రైతు వ్యవసాయ పొలానికి వెళుతూ అదుపుతప్పి కింద పడిపోవడంతో వెనుక నుంచి వస్తున్న ద్విచక్ర వాహనదారుడు ఢీకొనడంతో రవి అనే రైతు తీవ్ర గాయాలతో రోడ్డుపై పడి ఉండడంతో స్థానికులు అతనిని వైద్య నిమిత్తం ఆసుపత్రికి తరలించడం జరిగినది, వైద్యులు అతన్ని పరీక్షించి మార్గమధ్యంలోనే అతను చనిపోయినట్లు ధ్రువీకరించడం జరిగినది,పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఓబులవారిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ మహేష్ నాయుడు సోమవారం తెలియజేశారు.

# మడకశిరలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభం






**మడకశిర, ఫిబ్రవరి 23( రిపబ్లిక్ న్యూస్)**
మడకశిర మండలంలోని మెలవాయి గ్రామంలో వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ప్రత్యేక శిబిరం సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి నరసింహమూర్తి మాట్లాడుతూ, ఆధునిక వ్యవసాయ పరికరాలను రైతులకు చేరవేయడం వ్యవసాయ ఇంజనీరింగ్ విద్యార్థుల బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులు సేవా భావనతో సమాజాభివృద్ధికి కృషి చేయాలని ఆయన సూచించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ బి. సరోజినీ దేవి మాట్లాడుతూ, గ్రామ ప్రజలతో కలిసికట్టుగా పనిచేయడం నేర్చుకోవడానికి ఇలాంటి శిబిరాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.వికసిత భారత్ విజన్ 2047 సాధనలో విద్యార్థులు తమ వంతు సహకారం అందించాలని ఆమె కోరారు. స్థానిక పాఠశాల ప్రధానాచార్యులు రామకృష్ణ ఎన్ఎస్ఎస్ పుట్టుపూర్వోత్తరాలపై వివరాలు అందించారు. గ్రామ సర్పంచ్ రంగనాథ్ విద్యార్థులను అభినందిస్తూ, గ్రామాభివృద్ధి కార్యక్రమాలకు తమ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ప్రోగ్రామింగ్ ఆఫీసర్లు మురళీకృష్ణ, మంజుల వారం రోజులపాటు జరిగే సేవా కార్యక్రమాల వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తమకు ఇది ఆనందదాయక అనుభవమని పేర్కొన్నారు. కళాశాల అధ్యాపకులు సుమతి, విజయ్, ప్రశాంతి, జ్యోతి, గ్రామ ప్రజలు, రైతులు, స్కూలు విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రికార్డులు సకాలంలో ఇప్పించండి

**ఆర్.టి.ఐ నోడల్ ఆఫీసర్ కు ఫిర్యాదు**
**నోడల్ ఆఫీసర్ కు వినతిపత్రం అందజేత**
**విన్నవించిన ఆర్టిఐ కార్యకర్తలు**
**పూజారి చెన్నకేశవులు, కురుగుంట గోవిందు**



**అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 23,(రిపబ్లిక్ న్యూస్):**
రికార్డులు సకాలంలో ఇప్పించాలని ఆర్టిఐ కార్యకర్తలు పూజారి చెన్నకేశవులు, కురుగుంట గోవిందు పేర్కొన్నారు.అనంతపురం రూరల్ గ్రామపంచాయతీ నందుసమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ 19(1) ప్రకారం అప్పీలు దశలో ఉన్నప్పటికీ ఎంపీడీవో ఉచితంగా సమాచారాన్ని అందించాలన్నారు. అయితే సెక్రటరీ గారికి ఆదేశించినప్పటికీ రికార్డులు ఉచితంగా ఇవ్వడంలో నిర్లక్ష్యం చేశారని సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆర్టిఐ నోడల్ ఆఫీసర్ డిఆర్ఓ గారికివినతి పత్రం అందజేశారు.

**గ్రామపంచాయతీలో నిధులు దుర్వినియోగం**
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంతమంది రాజకీయ నాయకులు, గతంలో పనిచేసిన అధికారులు కుమ్మక్కై రికార్డులు ఇస్తే ఎక్కడ తమ తప్పులు బయటపడతాయననే ఉద్దేశంతోనే రికార్డులు ఇవ్వకుండా అడ్డుకుంటున్నారని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు.
ఈ సందర్భంగా ఆర్టిఐ నోడల్ ఆఫీసర్ డిఆర్ఓ తక్షణమే సదరు రికార్డులను చట్ట ప్రకారం ఉచితంగా ఇప్పించాలని వారు కోరారు.ఇదే గ్రామపంచాయతీలో శనివారం రికార్డుల తనిఖీలో నిధులు దుర్వినియోగమైనట్లు గుర్తించారు.అనంతరం సదరు రికార్డులను ఫోటోలు తీసుకోవడం జరిగిందన్నారు.అందులో ముఖ్యంగా ఈ గ్రామ పంచాయతీలో జరిగిన కాలువల పూడిక తీతలు, సిమెంట్ రోడ్లు,చెట్ల పొదల తొలగింపు తదితర పనులలో ఇన్పుట్ డేటా షీట్ రాయకనే ఎస్టిమేట్లు వేసినట్లు, ఫ్రీ మెజర్మెంట్ తీసివేయకుండా మొత్తం బిల్లులు చేసినట్లు గుర్తించామన్నారు.

**పీహెచ్ బిల్లును సర్పంచ్ వ్యక్తిగత అకౌంట్ లో జమ**
గత నాలుగు సంవత్సరాల్లో జరిగిన పనులకు సంబంధించి ఎం బుక్ నందు వర్కు రికవరీస్ అనగా జీఎస్టీ, ఐటి,క్వాలిటీ కంట్రోల్ కొరకు ఎం బుక్ నందు వర్కు రికవరీలు డిడక్షన్ చేయడం జరిగింది కానీ మొత్తం బిల్లును చెల్లించకుండా గ్రామపంచాయతీ అకౌంట్ లోనే ఉంచుకొని సదరు నిధులను డ్రా చేసినట్లు గుర్తించామన్నారు.పీహెచ్ మెటీరియల్ అనగా సున్నం, బ్లీచింగ్ పౌడర్, పారిశుద్ధ కార్మికుల మెటీరియల్ కొనుగోలు ఈ విషయంలో కొనుగోలు చేసిన షాప్ పేరుపైన పేమెంట్ చేయాల్సి ఉంది.అయితే ఆ మొత్తం బిల్లును సర్పంచ్ వ్యక్తిగత అకౌంట్ లో జమ అయినట్లు పలు అనుమానాలు వ్యక్త మవుతున్నాయన్నారు.

**సోషల్ ఆడిట్ మరలా పారదర్శకంగా జరగాలి**
గత నాలుగు సంవత్సరాల నుంచి ఈ మొత్తం దుర్వినియోగమైనట్లు గుర్తించామన్నారు.
ఇన్ని రకాల తప్పిదాలు ఉన్నప్పటికీ పర్యవేక్షణ క్వాలిటీ కంట్రోల్ చెక్, మెజర్ మెంట్, సోషల్ ఆడిట్ వీటన్నిటిని మ్యానేజ్ చేసినట్లు వ్యక్తమవుతున్నట్లు వారు తెలిపారు.
సోషల్ ఆడిట్ మరలా పారదర్శకంగా జరగాలని వారు డిమాండ్ చేశారు. జరిగిన తప్పిదాలపై గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ గారికి, గ్రామీణాభివృద్ధి శాఖ మినిస్టర్ గారికి, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ గారికి ఫిర్యాదు చేయబోతున్నట్లు ఆర్టిఐ కార్యకర్తలు తెలిపారు.
చట్ట ప్రకారం ఉచితంగా ఇవ్వాల్సిన రికార్డులు సకాలంలో నిర్ణీత గడువు లోపల ఇప్పించాలని వారు డిఆర్ఓ గారిని కోరారు. ఈ కార్యక్రమంలో గడ్డం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అత్యవసర చికిత్స అందించాలంటూ వినతి

**డయాలసిస్, హార్ట్ సేవలపై ప్రభుత్వ దృష్టి ఆకర్షణ**
**ఆరోగ్యశ్రీ పథకంలో ఆధార్ అడ్డంకులు తొలగించాలని డిమాండ్**
**పుట్టపర్తి స్పందనలో జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం**



**పుట్టపర్తి, ఫిబ్రవరి 23 (రిపబ్లిక్ న్యూస్)**
శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో బహుజన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పించారు. ఆధార్ కార్డు సమస్యల కారణంగా ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్యం పొందలేని పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న రోగులు డయాలసిస్, అలాగే హృదయ సంబంధిత అత్యవసర చికిత్సలు పొందడంలో ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఆధార్ కార్డు లేకపోవడం వల్ల ప్రాణాలను కాపాడుకోవడానికి ప్రజలు భూములు అమ్ముకోవాల్సిన పరిస్థితి వస్తోందని, ఆస్తులు లేని వారు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, అత్యవసర వైద్య సేవలు అందించడంలో ఆధార్ కార్డు సంబంధం లేకుండా ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచిత వైద్యం అందించేలా మార్గదర్శకాలు జారీ చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

# ఘనంగా వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట

**పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ**



**శింగనమల ఆధ్యాత్మికం, ఫిబ్రవరి 23,( రిపబ్లిక్ న్యూస్):**
శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. సోమవారం శింగనమల మండలం, పెరవలి గ్రామంలో వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ట జరిగింది.ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా మొదటగా వాల్మీకి విగ్రహ ప్రతిష్ట గావించారు. అనంతరం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ వాల్మీకి రామాయణం మానవాళికి ఆదర్శమని, సమాజంలోని అన్ని బంధాలకు ఒక మార్గదర్శకమని తెలియజేసారు. అనంతరం స్థానిక వాల్మీకి మహిళలు చైర్ పర్సన్ గారిని శాలువాతో సత్కరించి, మోమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురము పార్లమెంట్ సభ్యులు, వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి , వాల్మీకి కుల సంఘ పెద్దలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఇతర వాల్మీకి కుల పెద్దలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# బాలికల గురుకుల పాఠశాల దరఖాస్తి

**గుత్తి ఫిబ్రవరి 23 (రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ స్వాతి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ బాలికల గురుకుల పాఠశాల గుత్తి అనంతపురం జిల్లా లో 2026-2027 విద్యా సంవత్సరానికి ఐదవ తరగతి. మిగిలి ఉన్న ఖాళీలకు ఆరు ఏడు ఎనిమిదవ తరగతులలో ఉన్న సీట్ల ప్రవేశం కొరకు ఆన్లైన్ దరఖాస్తి చేసుకోవాలని ప్రిన్సిపాల్ స్వాతి తెలిపారు.
ప్రవేశ పరీక్ష దరఖాస్తుకు ప్రారంభ 18/02/2026 నుండి 31/03/2026 వరకు.
ప్రవేశ పరీక్ష తేదీ : 24/04/2026. ప్రిన్సిపాల్8712625063 పీఎం శ్రీ ఏపీ ఆర్ స్కూల్( బాలికలు) గుత్తిఅనంతపురం జిల్లా

# మంచికి ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తాం



**గుత్తి ఫిబ్రవరి 23( రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుత్తి పట్టణ బిజెపి కిసాన్ మోర్చా మహిళా అధ్యక్షురాలు కందుల హేమలత గుత్తి మండలం తురకపల్లి గ్రామ సమీపంలో వృద్ధులకు ఆశ్రయం కల్పించడం కొరకు వృద్ధాశ్రమం నిర్మించడం జరుగుతుంది ఈ సందర్భంగా గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు గుత్తి మరియు పామిడి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ తురకపల్లి గ్రామానికి వెళ్లి వృద్ధాశ్రమాన్ని సందర్శించి ఇలాంటి మంచి పని చేయడానికి ముందుకు వచ్చిన హేమలత కి మా సహాయ సహకారాలు కచ్చితంగా అందిస్తామని మంచి పనికి మా కుటుంబం ఎల్లప్పుడూ ముందు ఉంటుందని ఈ సందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో గుత్తి పట్టణ మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# ఇంటర్ పరీక్షలు ప్రారంభం

**16 మంది విద్యార్థులు గైర్హాజరు**

**బండి ఆత్మకూరు, ఫిబ్రవరి 23,( రిపబ్లిక్ న్యూస్):-** రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ పరీక్షా కేంద్రంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలోని 349 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 333 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు ప్రిన్సిపల్ వెంకటనారాయణ తెలిపారు. తొలి రోజు 16 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆయన వివరించారు. పరీక్షలు పూర్తిగా సీసీ కెమెరాల పర్యవేక్షణలో నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపల్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ఒక నిమిషం ఆలస్యం విధానం పటిష్టంగా అమలు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. పరీక్షా కేంద్రంలోని ప్రతి గదిలో గోడ గడియారం అమర్చినట్లు చెప్పారు. పరీక్షలకు నంద్యాల జిల్లా డిఇసి సభ్యులు సుంకన్న సిట్టింగ్ స్క్వాడ్ గా నియమించడం జరిగిందని ఆయన తెలిపారు.

# పుట్టపర్తి పోలీస్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**అడిషనల్ ఎస్పీ అంకిత సురాన ప్రజలతో నేరుగా సంభాషణ - వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు ప్రాధాన్యత**





**పుట్టపర్తి, ఫిబ్రవరి 23: (రిపబ్లిక్ న్యూస్)**
పుట్టపర్తి జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీర్స్) కార్యక్రమం ఘనంగా జరిగింది.జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ అంకిత సురాన ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అంకిత సురాన స్వయంగా ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఫిర్యాదుదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఓర్పుతో విన్న ఆమె, వెంటనే సంబంధిత అధికారులను ఫోన్ ద్వారా సంప్రదించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.బాధితులకు చట్టపరమైన న్యాయం అందేలా కఠినంగా పర్యవేక్షిస్తామని హామీ ఇచ్చారు.ప్రత్యేకంగా వికలాంగులు, వృద్ధులు, మహిళల నుండి వచ్చిన ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె స్పష్టం చేశారు. ఈ వేదికలో మొత్తం 96 ఫిర్యాదులు స్వీకరించబడ్డాయి. వాటిలో కుటుంబ సమస్యలు, ఆస్తి వివాదాలు, మోసపూరిత కేసులు, స్థానిక సమస్యలు వంటి విభిన్న అంశాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో సీఐ రెడ్డప్ప, డిటిఆర్బీ సీఐ లక్ష్మీకాంత్ రెడ్డి, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పోలీసులు చూపుతున్న చొరవపై హాజరైన వారు సంతృప్తి వ్యక్తం చేశారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికలు ప్రజలకు నేరుగా పోలీసు అధికారులతో మాట్లాడే అవకాశం కల్పిస్తున్నాయి. ఫిర్యాదులు తక్షణమే స్వీకరించి, సంబంధిత అధికారులను వెంటనే ఆదేశించడం వల్ల ప్రజల్లో నమ్మకం పెరుగుతోంది. ముఖ్యంగా సామాజికంగా బలహీన వర్గాలైన వికలాంగులు, వృద్ధులు, మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడం ఒక సానుకూల చర్యగా నిలుస్తోంది. ఇలాంటి కార్యక్రమాలు తరచుగా నిర్వహిస్తే, స్థానిక సమస్యలు వేగంగా పరిష్కారం అవుతాయి. ప్రజలు పోలీసులపై మరింత విశ్వాసం పెంచుకుంటారు

# పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ



**అనంతపురం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 23,(రిపబ్లిక్ న్యూస్):**
కన్నుల పండుగగా భాష్యం విద్యాసంస్థల్లో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ ఆదివారం నిర్వహించారు. అనంతపురం నగరంలో హౌసింగ్ బోర్డు నందు భాష్యం విద్యా సంస్థల్లో విద్యార్థులకు వీడ్కోలు సభ జరిగింది. ముఖ్య అతిథిగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు జి ఎల్ ఎన్ ప్రసాద్ పాల్గొన్నారు.

**విద్యార్థులు చరవాణికి దూరంగా ఉండాలి**
ఈ సందర్భంగా జి ఎల్ ఎన్ ప్రసాద్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు జీవితంలో ప్రతి ఒక్కరికి ప్రత్యేకమని, ఒక ప్రణాళికతో చదివితే లక్ష్యాన్ని చేరుకోవడం సులభమన్నారు. భాషలను నిర్లక్ష్యం చేయవద్దని, నేటి సమాజంలో ఆంగ్ల భాషకు ఉన్నటువంటి ప్రాముఖ్యతను తెలియజేశారు.విద్యార్థులు క్రమశిక్షణగా ఉండాలని, గురువులు చెప్పిన వన్నీ శ్రద్ధతో విని ఆచరించాలన్నారు.నేటి విద్యార్థులు చరవాణి వాడకం పెరిగిందని, వాటికి విద్యార్థులు దూరంగా ఉండాలని, తమ వ్యక్తిగత ఫోటోలను సామాజిక మాధ్యమాల్లో పెట్టకూడదన్నారు.నేటి ఆధునిక యుగంలో తమ మేధాశక్తిని పెంచుకోవాలన్నారు.

**కష్టపడితే ఏదైనా సాధించగలరు**
జెడ్ ఈఓ రవి వర్మ మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రుల, పాఠశాల గురువుల పట్ల కృతజ్ఞతా భావం కలిగి ఉండాలన్నారు.కష్టపడితే ఏదైనా సాధించగలరని, భవిష్యత్తును అంచనా వేయాలని విద్యలో మెలకులు నేర్చుకోవాలని, భాష్యం విద్యా సంస్థలు పట్ల తనకు ఉన్న కృతజ్ఞతా భావాన్ని ఆయన తెలియజేశారు.

**తల్లిదండ్రుల కష్టాలను గమనించి మసులుకోవాలి**
ప్రిన్సిపల్ బాలకృష్ణ మాట్లాడుతూ నిర్దిష్టమైన లక్ష్యం ఉండాలని ఆ లక్ష్యాన్ని సాధించడానికి ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. తూచా తప్పకుండ ఆచరించినప్పుడు మాత్రమే లక్ష్యాన్ని చేరుకోగలరని, తల్లిదండ్రులు పడుతున్నటువంటి కష్టాలను గమనించి మసులుకోవాలన్నారు. విద్యార్థులు ఏదైనా నిర్ణయాలు తీసుకునేటప్పుడు ఒకసారి మంచి చెడులు ఆలోచించి ముందుకెళ్లాలని భాష్యం విద్యాసంస్థను ఎంచుకున్నందుకు విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులు బాగా చదువుకొని, మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు.ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ, వైస్ చైర్మన్ హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ సాకేత్రామ్, హెచ్ఎం జ్యోత్స్న , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. వీడ్కోలు సభలో విద్యార్థులు తమ అనుభవాలను పంచుకొని భావోద్వేగానికి లోనయ్యారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:2023/87888



# అనూరియా వ్యాధిపై ఇంటింటి సర్వే

**73 శాంపిల్స్ సేకరించి పరీక్షలకు అందచేత -నలుగురు మృతి..12 మంది ఆస్పత్రుల్లో చికిత్స**

**అధికారులతో కలసి సమీక్షించిన కలెక్టర్ కీర్తి**

రాజమహేంద్రవరం,**ఫిబ్రవరి 23, (రిపబ్లిక్ న్యూస్):**అనూరియా వ్యాధితో రాజమహేంద్రవరంలో ఆసుపత్రుల్లో మరణించిన వారి సంఖ్య నాలుగుకు చేరిందని జిల్లా కలెక్టర్ చేకూరి కీర్తి వెల్లడించారు. నగరంలోని వివిధ ప్రైవేట్ ఆసుపత్రుల్లో 12 మంది చికిత్స పొందుతున్నారని ఆమె తెలిపారు. సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ఇంటింటా సర్వే నిర్వహించి 73 శాంపిల్స్ సేకరించామని వివరించారు. అలాగే పాల వ్యాపారికి చెందిన 42 గేదెల నుంచి పాలు సేకరించి.. ఆ శాంపిల్స్‌ను కూడా హైదరాబాద్ ల్యాబొరేటరీలకు పంపామన్నారు. రాజమహేంద్రవరంలో చోటు చేసుకున్న అనూరియా అంటే మూత్రం నిలిచిపోవడంపై జిల్లా ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఈ ఘటనకు సంబంధించిన అంశాలను ఉన్నతాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారికి కీలక ఆదేశాలు జారీ చేశారు. ÷ాజమహేంద్రవరంలోని లాలాచెరువు సమీపంలోని చౌడేశ్వరినగర్ పరిసర ప్రాంతాల్లో ఫిబ్రవరి 15 నుంచి పలువురు వాంతులవడం, మూత్ర విసర్జన కాకపోవడం, కడుపు ఉబ్బరం తదితర సమస్యలతో బాధపడుతున్నారు. ఈ రకమైన కారణాలతో 14 మంది నగరంలోని వివిధ ఆసుపత్రుల్లో చేరారు. వీరిలో బి.కనకరత్నం(76), తాడి కృష్ణవేడి(75) ఇప్పటికే మృతిచెందారు. వ్యాధికి గురైన వారిలో 60 ఏళ్లు పైబడిన వారే అధికంగా ఉన్నారు. 5 నెలల శిశువుతో పాటు మూడేళ్ల బాలుడు కూడా ఉన్నారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అనారోగ్యానికి గురవడంతో వారు అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. అయితే అనూరియా వ్యాధి బారినపడిన వారందరికి ఒకే వ్యక్తి పాలు సరఫరా చేస్తున్నట్లు వైద్యధికారులకు బాధితులు వెల్లడించారు. దీంతో పాల కల్తీ జరిగి ఉండవచ్చని వారు అనుమానం వ్యక్తం చేశారు. శివరాత్రి అంటే.. ఫిబ్రవరి 15న పాలు,పెరుగు చేదుగా అనిపించాయని బాధితులు వివరించారు. దీంతో పాల సదరు వ్యాపారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అలాగే బాధితుల రక్త, మూత్ర నమూనాలను ల్యాబ్‌కు పంపారు. ఆ నమూనాలకు నివేదికలు అందాల్సి ఉందని వైద్యులు తెలిపారు. ఇందులో కొత్త కేసులేవి నమోదు కాలేదని డీఎంహెచ్‌వో వెల్లడించారు.

# కనీస వేతనలు 26వేలకు పెంచాలి

**చీపురుపల్లిలోలో అంగన్‌వాడీల ఆందోళన**


చీపురుపల్లి,**ఫిబ్రవరి 23, (రిపబ్లిక్ న్యూస్)::** తమ సమస్యలను పరిష్కారం కోరుతూ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మరియు సిఐటియు ఆధ్వర్యంలో చీపురుపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో సోమవారం నిరసన దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు అంబాల గౌరి నాయుడు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు టీ మాలతి, నాగమణి లు మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన విధంగానే ప్రస్తుత ప్రభుత్వం కూడా అంగన్వాడీలను ఇబ్బందులు గురిచేస్తుందని వారు అన్నారు. ఫిబ్రవరి నుండి జరిగే బడ్జెట్ సమావేశాలలో అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని మిగిలిన మినీ సెంటర్ లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని సంక్షేమ పథకాలు అమలు చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా అంగన్వాడీలకు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని పెండింగ్లో ఉన్న 1810 మినీ వర్కర్లను క్వాలిఫికేషన్ రిలాక్సేషన్ ఇచ్చి మెయిన్ సెంట్రల్ గా మార్చాలని వారు కోరారు. గ్రాట్యూటీ అమలకు గ్లడైన్స్ రూపొందించి వేతనముతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలని కోరారు. అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అర్బన్ మరియు రూరల్ అనే తేడా లేకుండా అందరికీ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. హెల్పర్ల ప్రమోషన్లు నిర్దిష్టమైన గ్లడైన్స్ రూపొందించి అమలు చేయాలని అలాగే పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని వాడు ప్రభుత్వాన్ని కోరారు. మే నెల అంతా వేసవి సెలవుల జీవో ప్రకటించాలని కోరారు. వీటితోపాటు లబ్దిదారులకు బియ్యం ఆయిల్ కందిపప్పు లకు సంబంధించి క్వాంటిటీ పెంచాలని మెనూ చార్జీలు పెంచడంతోపాటు ఉచిత గ్యాస్ సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు అంతేకాకుండా ప్రీస్కూల్ బలోపేతం చేయాలని ఫ్రీ స్కూల్ పిల్లలకు తల్లికి వందన పథకాన్ని అమలు చేయాలని ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరూ అంగన్వాడి సెంటర్ లో ఉండాలని జీవో ఇవ్వాలని వర్కోరారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించుకుంటే తాము ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మరియు సిఐటియు నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# 3లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ సిఐ,ఎస్ఐ

కడప,**ఫిబ్రవరి 23, (రిపబ్లిక్ న్యూస్):** వైఎస్సార్ కడప జిల్లాలోని సింహాద్రిపురం పోలీస్ స్టేషన్‌పై ఏసీబీ జరిపిన దాడుల్లో సీఐ కేవీ రమణ, ఎస్ఐ అనిల్‌లు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఒక కేసు విషయంలో బాధితుడిని నుంచి రూ. 3 లక్షల లంచం డిమాండ్ చేయడంతో అతను ఏసీబీకి సమాచారం ఇచ్చాడు. దాంతో ఏసీబీ అధికారులు పక్కా ప్లాన్‌తో సీఐ, ఎస్ఐలను పట్టుకున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికాలు దాడులు చేశారు. పులివెందుల రూరల్ సీఐ, సింహాద్రిపురం ఎస్ఐలను ఈ దాడుల్లో ఏసీబీకి దొరికేశారు. పులివెందులలో అత్యంత వివాదాస్పద సీఐగా కేవీ రమణకు పేరుంది. తాజాగా పోలీస్ స్టేషన్‌లోనే లంచం తీసుకుంటూ పట్టుబడ్డ వైనం కేవీ రమణను మరింత ఇరకాటంలోకి నెట్టింది. మరోవైపు విజయనగరం జిల్లాలోని చాకివలస ఇంచార్జ్ వీఆర్వో ఏసీబీకి చిక్కారు. రూ. లక్ష లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు ఇంచార్జ్ వీఆర్ఓ చిట్టిబాబు.

# సరోగసి అక్రమాలపై విచారణ

**ఇడి కస్టడీకి డాక్టర్ నమ్రత -కోర్టు ఆదేశాలతో విచారణకు సిద్ధం**




హైదరాబాద్**ఫిబ్రవరి 23, (రిపబ్లిక్ న్యూస్):** సృష్టి సరోగసీ అక్రమాల కేసులో అరెస్టైన డాక్టర్ నమ్రతపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తులో మరింత వేగం పెరిగింది. ఈ కేసులో డాక్టర్ నమ్రతను ఈడీ కస్టడీకి అప్పగిస్తూ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాల ప్రకారం రెండు రోజుల పాటు ఈడీ కస్టడీలో విచారణ జరగనుంది. ఈ కేసు సరోగసీ పేరుతో అక్రమాలు, హవాలా, మనీలాండరింగ్ ఆరోపణలతో సంబంధం ఉండటంతో దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. డాక్టర్ నమ్రతను ఐదు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని ఈడీ కోర్టును కోరింది. అయితే కేసు వివరాలను పరిశీలించిన న్యాయస్థానం.. రెండు రోజుల పాటు మాత్రమే కస్టడీకి అనుమతించింది. కోర్టు ఆదేశాల ప్రకారం మంగళవారం, బుధవారం రెండు రోజుల పాటు ఈడీ అధికారులు డాక్టర్ నమ్రతను తమ కస్టడీలోకి తీసుకుని విచారణ చేపట్టనున్నారు. ఈ రెండు రోజుల విచారణలో కేసుకు సంబంధించిన కీలక అంశాలను వెలికితీసే ప్రయత్నం చేయనున్నారు. డాక్టర్ నమ్రతపై సరోగసీ సేవల పేరుతో అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి. చట్టబద్ధమైన విధానాలను పాటించకుండా, అక్రమంగా సరోగసీ వ్యవస్థను ఉపయోగించి భారీ మొత్తంలో డబ్బు వసూలు చేసినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ కేసులో ఇప్పటికే పలు కీలక ఆధారాలను సేకరించినట్లు సమాచారం. ఈ కేసులో ముఖ్యంగా హవాలా, మనీలాండరింగ్ అంశాలపై ఈడీ అధికారులు దృష్టి సారించారు. డాక్టర్ నమ్రత భారీ మొత్తంలో డబ్బు సేకరించి, హవాలా మార్గం ద్వారా విదేశాలకు తరలించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో డబ్బు లావాదేవీలు, బ్యాంక్ ఖాతాలు, విదేశీ సంబంధాలు వంటి అంశాలపై ఈడీ అధికారులు సమగ్ర విచారణ చేపట్టనున్నారు. ఈడీ కస్టడీ విచారణలో.. అక్రమంగా సేకరించిన డబ్బు తరలింపు మార్గాలు, ఇందులో పాల్గొన్న ఇతర వ్యక్తులు, విదేశీ సంబంధాలు వంటి అంశాలపై కీలక సమాచారం వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. ఈ కేసులో మరికొందరు వ్యక్తులు కూడా ఉన్నారా అన్న దానిపై అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. సరోగసీ వ్యవస్థను దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు రావడం సమాజంలో ఆందోళన కలిగిస్తోంది. ఈ కేసు ద్వారా అక్రమంగా జరుగుతున్న కార్యకలాపాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

# లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ,

## ముక్కావరలక్ష్మి.





**ఓబులవారిపల్లి ఫిబ్రవరి 23 రిపబ్లిక్ న్యూస్.**

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు సోమవారం కూడా చైర్మన్ తెలుగుదేశం పార్టీ రైల్వే కోడూరు ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి పంపిణీ చేయడం జరిగినది, వివరాల్లోకి వెళితే పెనగలూరు మండలం పాత సింగనమాలకు చెందిన గుండులూరు మౌనికకు 41,870 రూపాయల చెక్కును, అదే మండలానికి చెందిన టంగుటూరు వెంకటస్వామికి 37,250 చెక్కును ఇండ్లూరు నాగిపోవు నరసింహులకు 57,89 చెక్కును సాతపల్లె తాళ్ల సిద్ధారెడ్డికి 1,00970 రూపాయల చెక్కును, పంపిణీ చేయడం జరిగినది అనంతరం పెనగలూరు మండలం కంబాలకుంట బీసీ కాలనీకి చెందిన మారం రెడ్డి బుడ్డమ్మకు 45 వేల ఎనిమిది వందల తొంబై ఐదు రూపాయలు చెక్కును అదే గ్రామానికి చెందిన ఆమదశాల వరప్రసాద్ కు 36వేల 739 చెక్కును పెనగలూరు మండలం కొత్త సంఘం మాల చింతకాయల దినేష్ మరణానంతరం అతనికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును దినేష్ తరపున చింతకాయల లావణ్య కు 46వేల 695 రూపాయల చెక్కును ఆమె స్వగృహం నందు అందజేయడం జరిగినది పెనగలూరు మండలం జాడవారిపల్లె దొడ్డిపల్లి బాబు మరణానంతరం ఆయన తరపున దొడ్డిపల్లె సుభాషినికి 86 వేల 295 రూపాయల చెక్కును అందజేయడం జరిగినది, ఓపిలికి చెందిన సోమేశుల ప్రవీణ్ కు మంజూరైన చెక్కును మరణానంతరం కాళీ కీర్తి కి 1,90,000 చెక్కును ఆమె స్వగృహంలో అందడం జరిగినది పెనగలూరు మండలం నారాయణ నెల్లూరుకు చెందిన మాలెం గిరివర్ధనకు 22 వేల ఏడు వందల ఒక రూపాయి చెక్కును వారికి అందజేసిన అనంతరం వరలక్ష్మి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదల పక్షపాతి అని పేదల అభివృద్ధికి ఎల్లప్పుడు కట్టుబడి ఉంటుందని సామాజికంగా ఆర్థికంగా విద్యా ఆరోగ్య అన్ని రంగాలలో వారి అభివృద్ధికి తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని అన్నారు, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు ఎదురైనప్పుడు కార్పొరేట్ వైద్యం చేయించుకోలేని స్థితిలో పేదలు ఉన్న ఎడల ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందడం జరుగుతోందని అన్నారు, ఈ కార్యక్రమంలో పెనగలూరు మండలం స్థానిక కూటమి నాయకులు సర్పంచులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది,

# అంగరంగ వైభవంగా పెద్దమ్మ దేవత దేవర మహోత్సవం

**అనంతపురం ప్రతినిధి, ఫిబ్రవరి 23, (రిపబ్లిక్ న్యూస్):**

కూడేరు మండలం కడదరకుంట గ్రామంలో పెద్దమ్మ దేవత దేవర మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు గంగపూజ, గణపతి పూజ, పుణ్యా వాచనము, నాంది పూజ, రక్షబంధనము, నవగ్రహ కలశ స్థాపనము, పంచామృతాభిషేకాలు జరిగాయి. వాటితోపాటు వరుణ వాస్తు హోమం, గణపతి హోమం, నవగ్రహ హోమం, పూర్ణాహుతి, మహా మంగళహారతి నిర్వహించారు. సోమవారం సాయంత్రం 4 గంటలకు గుర్రపు పల్లకి పై తోపుదుర్తి వారి మల్లెల కాపుల శ్రీ వెంకటేశ్వర స్వామి వెండి ప్రతిమకు భారీ పూలమాలలు వేసి,వివిధ పూలతో పల్లకిని అలంకరించారు. అనంతరం





పెద్దమ్మ తల్లికి వెండి ప్రతిమను అలంకరించి, పట్టు చీర గట్టి ఒడి బియ్యం పోసి, వెండి గొడుగులు అలంకరించి, పూలు పళ్ళు పెట్టి, నిమ్మకాయల హారం వేసి, అనంతరం ఆమెకు ఆకు పూజ కట్టారు. తోపుదుర్తి శ్రీ వెంకటేశ్వర స్వామి, పెద్దమ్మతల్లి ప్రతిమలను ఉరుముల వాయిద్యాలతో ఊరేగింపు అంగరంగ వైభవంగా కొనసాగింది. ఊరేగింపులో భాగంగా వెండి గొడుగు వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక ఆకర్షణగా మిగిలింది. వడ్డెరల కుల బాంధవులు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో తరలి వచ్చారు.గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. సోమవారం మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం అర్ధరాత్రి 12.15 గంటల నుండి 1.15 లోపు దేవర మహోత్సవంలో దున్నపోతును బలి ఇవ్వనున్నారు. మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు అమ్మవారి ఊరేగింపు నిర్వహించనున్నారు. సోమవారం అర్ధరాత్రి దున్నపోతు బలి ఇచ్చిన తర్వాత వడ్డెర కులస్తుల ఇంట

రెండు పొట్టేళ్ల నుంచి దాదాపు ఆరు పొట్టేళ్ల వరకు అమ్మవారికి బలి ఇస్తారు. దీంతో కడదరకుంట గ్రామం జనసంద్రమైంది. పలు రాజకీయ పార్టీ నాయకులు దేవర మహోత్సవానికి హాజరయ్యారు. ఈ దేవరను

ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి లేదా ఐదు సంవత్సరాలకు ఒకసారి నిర్వహిస్తారు.

# హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు

## - సీఐ శ్రీనివాసరావు.

**ఓబులవారిపల్లి ఫిబ్రవరి 23 రిపబ్లిక్ న్యూస్.**

గ్రామీణ ప్రాంత ప్రజలు ద్విచక్ర వాహనాలు నడిపే క్రమంలో హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్య నేరమని అత్యంత ప్రమాదకరమని రైల్వే కోడూరు నియోజకవర్గం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు అన్నారు, హెల్మెట్ ధరించి వాహనాలు నడపడం శ్రేయస్కరమని మైనర్లు ద్విచక్ర వాహనాలను నడపడం అత్యంత ప్రమాదకరమని ఈ విషయంలో తల్లిదండ్రులు పిల్లలకు అవగాహన కల్పించాలని లేనియెడల పిల్లలు రహదారులపై ద్విచక్రాల వాహనాల నడపడం చట్టరీత్యా నేరమని తల్లిదండ్రులు పిల్లలకు తెలియజేయాలని లేనిపక్షంలో తల్లిదండ్రులు తగు చర్యలకు బాధ్యులు అగుదురని ఆయన సూచించారు



సోమవారం ఓబులవారిపల్లి మండలం కడప చెన్నై ప్రధాన రహదారి కొర్లకుంట క్రాస్ వద్ద వాహనాలు తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన వాహనదారులతో సమావేశం ఏర్పాటు చేసి వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్లు ధరించాలని లేనిచో పక్షంలోప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆయన సూచించారు హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఓబులవారిపల్లి ఎస్సై మహేష్ నాయుడు మాట్లాడుతూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపడం శ్రేయస్కరమని హెల్మెట్ ప్రయాణం మనల్ని కాపాడడమే కాకుండా ఇతరులను కూడా కాపాడుతుందని అందుకే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలు నడపాలని మైనర్లు ద్విచక్ర వాహనాల నడపడం చట్టరీత్యా నేరమని ఈ విషయంలో తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్త తీసుకోవాలని ఆయన అన్నారు, వాహనాల తనికెళ్లలో భాగంగా పట్టుబడ్డ వాహనదారులకు అవగాహన కల్పించి రోడ్డు భద్రతపై పలు సూచనలు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్యం పోషణ పై అవగాహన సదస్సు







## ఏపీఎం సుబ్బలచ్చమ్మ.

**ఓబులవారిపల్లి ఫిబ్రవరి 23 రిపబ్లిక్ న్యూస్.**

మండలంలోని 25 గ్రామాల పరిధిలోని డ్వాక్రా మహిళలకు పారిశుద్ధ్యం పోషణ ఆరోగ్యం పై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది, ఈ సదస్సు మండల కేంద్రం పుల్లంపేటలోని మండల అభివృద్ధి కార్యాలయంలో స్త్రీ సెక్సీ భవన్లో ఏపీఎం సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా సుబ్బలక్ష్మి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం పసిపిల్లలకు పోషణ ఆరోగ్యం పై పలు సూచనలు చేయడం జరిగినది, గ్రామీణ ప్రాంత పిల్లలలో ఆరోగ్యవంతమైన జీవనం కొరకు పౌష్టికాహారం ఇవ్వడం ఎంతైనా అవసరమని ఆమె డ్వాక్రా మహిళలకు తెలియజేశారు గ్రామాలలో శుభ్రత పరి శుభ్రత నిర్వహించడం ఎంతైనా అవసరమని ఆమె ఈ సందర్భంగా సిసి లకు డ్వాక్రా మహిళలకు తెలియజేశారుమండల సమైక్య పరిధిలో ఉన్న 25 గ్రామ సమాఖ్యల నుండి ఆరోగ్యం పోషణ కి సంబంధించి ముగ్గురు సబ్ కమిటీ సభ్యులకు మండల సమైక్య నందు ఒక రోజు శిక్షణ ఇవ్వడం జరిగింది . ఈ శిక్షణలో ఆరోగ్యము, పోషణ పారిశుద్ధ్యం పై అవగాహన కల్పించడం జరిగింది.గ్రామస్థాయిలో ఉన్న సంఘ సభ్యులకు వివరించేందుకు వీళ్ళకి అవగాహన కల్పించడం జరిగింది. ఈ శిక్షణకి మండల సమైక్య అధ్యక్షురాలు కరీమున్నీసా , పేట సిసి వెంకట రమణమ్మ, పుల్లంపేట క్లస్టర్ సిసి రుద్రాచారి, వత్తలూరు క్లస్టర్ సిసి ఆనంద్, ఎఫ్ పి ఓ సి సి శాంతమ్మ అకౌంటెంట్ పాల్గొనడం జరిగింది,

# ప్రజలకు చేరువగా మండలంలో ప్రజావాణి కార్యక్రమం

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ -నిజాంపేట్ మండల కేంద్రంలో....దరఖాస్తులు స్వీకరణ

**మెదక్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 23( రిపబ్లిక్ న్యూస్)**
ప్రజల దూర భారాన్ని, ప్రజల సమయాన్ని తగ్గించడం కోసమే మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.
సోమవారం నిజాంపేట్ మండలంలో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. మండల కేంద్రాల్లో ప్రజావాణిని మరింత బలోపేతం చేస్తామని, ప్రజలదూర భారాన్ని, ప్రయాణ బత్యాల్ని, సమయాభావాన్ని తగ్గించడం కోసమే ఈ ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నిజాంపేట ప్రజావాణిలో ప్రజల నుండి వివిధ సమస్యలపై...దరఖాస్తుల స్వీకరించినట్లు తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని సమస్యలు పరిష్కరించి, పరిష్కారం కాని వాటిని రాతపూర్వకంగా ఫిర్యాదుదారులకు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. భూ సమస్యలన్నీ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కోర్టు పరిధిలో, పోలీసు పరిధిలో ఉన్న వాటిని





సంబంధిత శాఖలకు పంపించాలన్నారు.
వచ్చిన ప్రతి దరఖాస్తును ఆన్లైన్ చేసి, వారం రోజుల్లో పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజలు జిల్లా కార్యాలయాల చుట్టూ తీరవలసిన అవసరం లేకుండా మండల స్థాయిలోనే వారి సమస్యలకు పరిష్కారం దొరికేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు.
నేటి నిజాంపేట్ ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్య అధికంగా ఉన్నందువల్ల వాటిని పరిష్కరిస్తామని పరిష్కరించని వాటిని రాతపూర్వక సమాధానం అందిస్తారని పేర్కొన్నారు.
ప్రతి సోమవారం మండల స్థాయిలో ఉన్న అధికారులందరూ అది తూచా తప్పకుండా ప్రజావాణి కార్యక్రమంలో హాజర అవ్వాలని ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో తాహాసిల్దార్ శ్రీనీవాస్ ఎంపీడీవో రాజా రెడ్డి మండల స్థాయి అధికారులు, రెవిన్యూ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# మల్లాపూర్ గ్రామ పంచాయతీ పాలక వర్గంకు సన్మానం



**మల్లాపూర్ పిబ్రవరి 23 (రిపబ్లిక్ న్యూస్)** ఈరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారిణి వాహిని ఆధ్వర్యంలో మల్లాపూర్ గ్రామ పంచాయతీ పాలకవర్గంను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కాగా ఇటీవలే ఉత్తమ ల్యాబ్ టెక్నీషియన్ గా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న దాసరి ఉమా దేవి, ఎల్.సుమలతని పాలకవర్గం అభినందించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, ఉప సర్పంచ్ గడ్డం సోమ రెడ్డి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామ్ మోహన్, సూపర్వైజర్లు శకుంతల, టీ.విజయ, ఫార్మసిస్ట్ ఆఫీసర్ మహేశ్వరి, నర్సింగ్ ఆఫీసర్స్ సుమ, మధులత, ఏ.ఎన్.ఎం అంజలి, ఆశా వర్కర్లు ముద్దం సరిత, ముద్దం శిరీష, సబ్బని ప్రేమలత, ముక్కెర రమ, ఆకుతోట లీలా రాణి, ఆకుతోట లావణ్య, వార్డు సభ్యులు కొంపెల్లి రాకేష్, ఏనుగు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ వర్గాలకు ఉపాధి అవకాశాల కల్పన

**మల్లాపూర్ పిబ్రవరి 23 (రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ ఆర్థిక అభివృద్ధి & స్వయం ఉపాధి అవకాశాల కల్పన లక్ష్యంగా తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం ఎకనామిక్ సపోర్ట్ స్కీం కింద రెండు ముఖ్యమైన పథకాలను 2025- 26 ఆర్థిక సంవత్సరానికి అమలులోనికి తీసుకువచ్చినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి అలువాల శ్రీకాంత్ తెలిపారు.



### మొదటి పథకం

**తుర్క కాశ ముస్లిం వర్గానికి టూల్ కిట్లు మరియు జనరేటర్లు పంపిణీ.**
రాళ్లు కత్తిరించే వృత్తిలో నిమగ్నమైన పేద తుర్క కాశ ముస్లిం వర్గానికి చెందిన లబ్ధిదారుల కోసం జీవనోపాధి మెరుగుదల లక్ష్యంగా ఈ పథకం అమలు చేయబడుతుందిప్రతి లబ్ధిదారుడికి 60,000 రూపాయలు చొప్పున పదివేల రూపాయల విలువైన టూల్ కిట్ మరియు 50 వేల రూపాయల విలువైన జనరేటర్ 100% సబ్సిడీతో ఒకేసారి అందించబడుతుంది.

### రెండో పథకం

**మైనార్టీ యువతకు ఈ స్కూటర్లు పంపిణీ పైలట్ ప్రాజెక్ట్.**
మైనార్టీ యువత పురుషులు ఆర్థికంగా బలోపేతం కావడానికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ స్కూటర్ల పంపిణీ పథకం అమలు చేయబడుతుంది.
ఈ పథకంలో ఈ స్కూటర్ యూనిట్ వ్యయం 1,50,000 కాగా అందులో 80% సబ్సిడీ (1,20,000) ప్రభుత్వం అందిస్తుంది మిగిలిన 20%(30,000) లబ్ధిదారుడు వాటాగా ఉంటుంది. ఎంపికైన లబ్ధిదారులను బఎవతీ/శీశ్రీఖ/తీఖజూఱఅశీ వంటి సేవా సంస్థ లతో అనుసంధానం చేయడం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించబడతాయి.
ఈ రెండు పథకాల కోసం ఆన్లైన్ దరఖాస్తులు తేదీ 20/02/2026 10.30am to 01/03/2026 11.59 pm వరకు TGOBMMS website
ఞఞ.ట్రశీఎఎం.ట్రశీజ.ఱఅ లో అప్లై చేసి దరఖాస్తు యొక్క హార్డ్ కాపీలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం మల్లాపూర్ లో సమర్పించగలరు.

**దరఖాస్తుతో జత పరచవలసినవి**

1. తుర్క కాశ కమ్యూనిటీ సర్టిఫికెట్ Issued by community association
2. పాస్పోర్ట్ సైజ్ ఫోటో
3. ఆధార్ కార్డ్/ రేషన్ కార్డ్
4. లబ్ధిదారుని వయసు 21 నుండి 55 సంవత్సరాల మధ్య ఉండాలి.
5. గత ఐదు సంవత్సరాలలో స్త్రఎటఎ నుండి ఎలాంటి ఆర్థిక సహాయం పొంది ఉండకూడదు.

**ఈ స్కూటర్ కొరకు జత చేయవలసిన పత్రాలు.**

1. కమ్యూనిటీ సర్టిఫికెట్
2. పాస్పోర్ట్ సైజ్ ఫోటో
3. ఆధార్ కార్డ్/ రేషన్ కార్డ్
4. లబ్ధిదారుని వయసు 21 నుండి 40 సంవత్సరాల మధ్య ఉండాలి
5. ఆదాయ ధ్రువీకరణ పత్రం
6. గత ఐదు సంవత్సరాలలో స్త్రఎటఎ నుండి ఎలాంటి ఆర్థిక సహాయం పొంది ఉండకూడదు.
7. కనీసం విద్యార్హతగా పదవ తరగతి ఉత్తీర్ణుడై ఉండాలి.
8. పాన్ కార్డు9. డ్రైవింగ్ లైసెన్స్

ఆన్లైన్ దరఖాస్తు తో పాటుగా వీటిని ఎంపీడీవో ఆఫీసులో సమర్పించవలసిందిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి అలువాల శ్రీకాంత్ గారు తెలిపారు.

# జోగిపేట వాసికి ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్ అందజేసిన మంత్రి దామోదర రాజనర్సింహ.



**ఆందోల్ ప్రతినిధి ఫిబ్రవరి 23( రిపబ్లిక్ న్యూస్)**ఊపిరితిత్తుల సంబంధ అనారోగ్యంతో బాధపడుతున్న జోగిపేట వాసికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్ అందజేశారు. జోగిపేట 16వ వార్డుకు చెందిన గంజి మల్లేశం చాలాకాలంగా ఊపిరితిత్తుల సంబందించిన అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఇదివరకే చికిత్స కోసం లక్షల రూపాయలు ఖర్చు అయ్యాయని, ప్రతినెలా 10వేల రూపాయలు వెచ్చించి ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్, బై ప్యాక్ మెషిన్ అద్దెకు తెచుకుంటునట్లు వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్ మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో మంత్రి ఇచ్చిన హామీ మేరకు సోమవారం మినిస్టర్ క్వార్టర్స్ లో మంత్రి దామోదర చేతుల మీదుగా మల్లేశం కుటుంబ సభ్యులకు ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్, బై ప్యాక్ మెషిన్ అందజేశారు. ఈ సందర్భంగా మల్లేశం కుటుంబ సభ్యులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## ఆరవ వార్డ్ కౌన్సిలర్ రాచకొండ జ్యోతి ప్రదీప్ గౌడ్ కు ఘనంగా సన్మానం.




**అందోల్ ఫిబ్రవరి 22 రిపబ్లిక్ న్యూస్**
అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 6వ వార్డ్ కౌన్సిర్ రాచకొండజ్యోతి ప్రదీప్ గౌడ్ కు సాక్షి డిజిటల్ న్యూస్ రిపోర్టర్ జెల్ల బాగయ్య , రిపబ్లిక్ రిపోర్టర్ బుచ్చయ్య శాల్వ కప్పి సన్మానించారు.

## నాలుగో వార్డ్ కౌన్సిలర్ తిరుమల హరికృష్ణ గౌడ్ కు ఘనంగా సన్మానం.



**అందోల్ ఫిబ్రవరి 22 రిపబ్లిక్ న్యూస్**
అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 4వ వార్డ్ కౌన్సిలర్ తిరుమల హరికృష్ణ గౌడ్ కు సాక్షి డిజిటల్ న్యూస్ రిపోర్టర్ జెల్ల బాగయ్య , రిపబ్లిక్ రిపోర్టర్ బుచ్చయ్య శాల్వ కప్పి సన్మానించారు.

## నాలుగో వార్డ్ కౌన్సిలర్ తిరుమల హరికృష్ణ గౌడ్ కు ఘనంగా సన్మానం.



**అందోల్ ఫిబ్రవరి 22 రిపబ్లిక్ న్యూస్**
అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 4వ వార్డ్ కౌన్సిలర్ తిరుమల హరికృష్ణ గౌడ్ కు సాక్షి డిజిటల్ న్యూస్ రిపోర్టర్ జెల్ల బాగయ్య , రిపబ్లిక్ రిపోర్టర్ బుచ్చయ్య శాల్వ కప్పి సన్మానించారు.

# సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు

## ఆందోల్ మండల ప్రజా పరిషత్ స్కూల్ పాఠశాల

## స్టాఫ్ కు టాయిలెట్ బాత్రూం ఉన్నాయి విద్యార్థిని విద్యార్థులకు లేవు










**ఆందోల్ ప్రతినిధి ఫిబ్రవరి 23 రిపబ్లిక్ న్యూస్**
ఆందోల్ మున్సిపాలిటీ ప్రాంతంలో గల సిపిఎస్ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులు చదువుకుంటున్న పాఠశాలలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో అధికారులు సిబ్బంది పూర్తిగా నిర్లక్ష్యంతో కనీసం పాఠశాలలో మూత్రశాల లేకపోవడం బాత్రూమ్స్ లేకపోవడం పాఠశాల ఆవరణలో చూస్తే ఎంత చిందర వందరంగా పాఠశాల పరిస్థితిని ఒకసారి అధికారులు వచ్చి చూస్తే ఇది పాఠశాలనా లేక ఇంకేమైనా చందంగా పాఠశాల పరిస్థితి చాలా దీనంగా ఉన్నది కాబట్టి బి మల్లికార్జున్ మాట్లాడుతూ పాఠశాలలో పాఠాలు నేర్చుకొని బావి భారత పౌరులుగా తీర్చుకోబడి ఎంతో ఉన్నతమైన స్థానాన్ని ఎదగాలనే ఒక సంకల్పంతో నడుస్తున్నటువంటి ఈ విద్యా వ్యవస్థలో మా గ్రామమైనటువంటి ఆందోలులో మండల ప్రజా పరిషత్ స్కూల్ పాఠశాలలో పిల్లలకు కనీస సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకున్న నాధుడు లేరు ఎక్కడపడితే అక్కడ మూత్రం పోయడం బాత్రూం పోదామంటే ఎక్కడో ఒకచోట పోవడం టాయిలెట్ బాత్రూం సౌకర్యం ఉంటదా ఉండదా ఉంటే దీనికి నిర్లక్ష్యం ఎవరు కాబట్టి విద్యార్థినీ విద్యార్థులకు తక్షణమే పాఠశాలలో అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తూ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత పాఠశాల యాజమాన్యం ఎన్నికైనటువంటి కౌన్సిలర్ గారు దృష్టి పెట్టి సమస్యను పరిష్కరించే రీతిలో ప్రయత్నం చేసి పిల్లలకు న్యాయం చేయాలని ఆయన కోరారు

# ఎమ్మెల్యే మాధవరం ఆరోపణలను ఖండించిన హైడ్రా

**సున్నం చెరువుసరిహద్దులు మారబోవని చెప్పిన హైడ్రా**

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆరోపణల్లో నిజం లేదని స్పష్టీకరణ**

**2014లో నిర్ధారించిన హద్దుల ప్రకారమే అభివృద్ధి పనులు జరుగుతున్నాయి**

**ఆక్రమణలకు గురైన చెరువును 31 ఎకరాలకు విస్తరించామని వెల్లడి**

**పేదలకు అన్యాయం, పెద్దలకు రక్షణ కల్పించే ఉద్దేశం లేదని స్పష్టత**

మాదాపూర్‌లోని సున్నం చెరువు పూర్తిస్థాయి నీటిమట్టం (ఎఫ్‌టీఎల్) సరిహద్దుల్లో ఎలాంటి మార్పులు చేయడం లేదని హైడ్రా స్పష్టం చేసింది. చెరువు ఎఫ్‌టీఎల్ హద్దులను మార్చి అభివృద్ధి పనులు చేపడుతున్నారంటూ కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించింది. చెరువు అభివృద్ధి పనులను అత్యంత శాస్త్రీయంగా, పారదర్శకంగా చేపడుతున్నామని, ఇందులో ఎవరికీ అనుమానాలు అవసరం లేదని ఒక ప్రకటనలో పేర్కొంది. సున్నం చెరువు ఎఫ్‌టీఎల్‌ను 2014 మే నెలలోనే నిర్ధారించారని, ఆ సరిహద్దుల మేరకే ప్రస్తుతం పనులు చేపడుతున్నామని హైడ్రా వివరించింది. ఈ పనుల్లో పేదలకు అన్యాయం చేయడం గానీ, పెద్దలను కాపాడటం గానీ జరగడం లేదని తేల్చిచెప్పింది. ఒకప్పుడు ఆక్రమణలకు గురై కేవలం 14 ఎకరాలకు కుచించుకుపోయిన ఈ చెరువును, 2014లో ఇరిగేషన్ శాఖ నిర్ధారణ ప్రకారం 31 ఎకరాలకు విస్తరించిన విషయాన్ని గుర్తుచేసింది. ఇరిగేషన్, రెవెన్యూ వంటి సంబంధిత శాఖల సమన్వయంతోనే ఎఫ్‌టీఎల్ నిర్ధారణ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరిగిందని తెలిపింది. సోమవారం సున్నం చెరువును సందర్శించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు, అక్కడే ఉన్న ఇరిగేషన్ అధికారులు వాస్తవాలను వివరించారని హైడ్రా పేర్కొంది. 2014లో ఇరిగేషన్ శాఖ నిర్ణయించిన జియో కో-ఆర్డినేట్స్ (అక్షాంశాలు, రేఖాంశాలు) ప్రకారమే ఎఫ్‌టీఎల్ సరిహద్దులను గుర్తించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని స్పష్టం చేసింది. చెరువు ఎఫ్‌టీఎల్ సరిహద్దులు శాశ్వతమైనవని, వాటిని మార్చే ప్రసక్తే లేదని హైడ్రా తన ప్రకటనలో పునరుద్ఘాటించింది.

# దివ్యాంగులకు మూడు చక్రాల సైకిళ్ల పంపిణీ

## జి.పి.వెంకటస్వామి పెట్రోల్ స్టేషన్ యజమాని గుత్తి శ్రీహరి సౌజన్యంతో పంపిణీ



**నంద్యాల ఫిబ్రవరి 23 (రిపబ్లిక్ న్యూస్):**నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం డేనియల్ పురం గేట్ సమీపంలో ఉన్న జి.పి. వెంకటస్వామి హిందుస్థాన్ పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్ యజమాని గుత్తి శ్రీహరి సౌజన్యంతో 40 వేల రూపాయల విలువ చేసే మూడు చక్రాల సైకిళ్లను అయిదు మంది దివ్యాంగులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా దాత శ్రీహరిని నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ,అధ్యక్షులు ఎం.పీ.వీ. రమణయ్యలు శాలువా జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ దివ్యాంగులకు అవసరమైన సహాయ సహకారాలు నిరంతరం కొనసాగుతాయని అన్నారు. గుత్తి శ్రీహరి భవిష్యత్ లో కూడా దివ్యాంగులకు సహకారం అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జి.పి. వెంకటస్వామి హిందుస్థాన్ పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్ అకౌంటెంట్ మోహన్,లయన్స్ క్లబ్ సభ్యుడు రామయ్య, కార్యాలయ కార్యదర్శి ఆలా మధు, సూర్య,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# శ్రీ జగజ్జనని అమ్మవారికి నీటితో అభిషేకాలు.

## -గండా దీపం తలపై పెట్టుకొని వచ్చిన మహిళలు.

**నంద్యాల ఫిబ్రవరి 23 (రిపబ్లిక్ న్యూస్):.**

ప్రపంచంలో రెండవ దేవాలయమైన శ్రీ జగజ్జనని అమ్మవారి వార్షికోత్సవం మొదటి రోజు అంగరంగ వైభవంగా జరిగింది.ఉదయాన్నే అమ్మవారి ఇస్తావా విగ్రహాన్ని వేద పండితుల ఉచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రతి ఏటా ఫిబ్రవరి 23 నుంచి అయిదు రోజులు అమ్మవారికి నీటితో అభిషేకాలు,ఆవు పాలతో అభిషేకాలు,కూరగాయలతో దండలు,పూల దండలు,పండ్లతో దండలు రోజుకో అలంకారాలతో భక్తులకు కనుల పండుగ గా చేస్తారు.ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం వరకు కుల మతాలకు అతీతంగా భక్తులు ఇంటినుంచే చెంబులు,బిందెలతో సిద్ధ మైన నీటిని,పవిత్ర జలాలు తీసుకొని సంప్రదాయ దుస్తులు ధరించి అందరూ తలపై వారు తెచ్చిన నీటిని అంతరాలయంలో కి వెళ్ళి అమ్మవారికి నీటితో అభిషేకం కు వేల సంఖ్యలో భక్తులు చేశారు.అమ్మవారి లీలలు ఎలా





ఉంటాయంటే దూర ప్రాంతాల నుంచి కొందరు భక్తులు గండా దీపం తలపై పెట్టుకొని వారి గ్రామాల నుంచి తీసుకొని వచ్చినా గాలి ఉన్నా గండా దీపం అమ్మవారి దేవాలయం వరకు దేదీప్యమానంగా వెలుగుతూ రావడం విశేషం.అంతరాలయంలో అమ్మవారిని దగ్గరినుంచి చూస్తూ నీటితో అభిషేకం కళ్ళారా చూసిన భక్తులు పరవశం పొందారు.భక్తులకు అందరికీ ఉదయం టిఫిన్,మధ్యాహ్నం భోజనం వితరణ చేశారు.సాయంత్రం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవాలయం నిర్వాహకులు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు చేపట్టారు.భక్తుల నుంచి ఒక్క పైసా టికెట్ వసూళ్లు,ప్రత్యేక,దర్శనాలు,వి. ఐ. పి.దర్శనాలు లేకపోవడం ఆ ఆలయ ప్రత్యేక కావడంతో భక్తులు అభినందిస్తున్నారు.

# జనగణన శిక్షణకు అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలి

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, బ్యూరోఫిబ్రవరి 23 (రిపబ్లిక్ న్యూస్):**
జిల్లాలో నిర్వహించనున్న జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి ఈ నెల 24, 25, 26 తేదీలలో మూడు రోజులపాటు జిల్లా స్థాయి శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో జనగణన శిక్షణ కార్యక్రమంపై కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, శిక్షణ కార్యక్రమానికి సంబంధిత అధికారులు తప్పనిసరిగా హాజరై, అందించే మార్గదర్శకాలను పూర్తిగా అవగాహన చేసుకోవాలని ఆదేశించారు. ఈ శిక్షణ కార్యక్రమం అయ్యలూరు మెట్టలోని ఎస్‌వీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించబడుతుందని, ప్రతిరోజూ ఉదయం 9.00 గంటలకల్లా హాజరు కావాలని స్పష్టం చేశారు. అధికారులకు ఎటువంటి సెలవులు లేదా మినహాయింపులు అనుమతించబడవని తెలిపారు. జిల్లా కలెక్టర్ (ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్), జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సబ్ డివిజనల్ స్థాయి ఆర్డీఓలు, సబ్ కలెక్టర్లు, మండల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, డిప్యూటీ తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు ఈ శిక్షణకు హాజరుకావాల్సి ఉంటుందని పేర్కొన్నారు. మొత్తం 164 మంది అధికారులను మూడు బ్యాచ్‌లుగా విభజించి, పూర్తి స్థాయి ఆన్‌లైన్, హ్యాండ్స్-ఆన్ విధానంలో శిక్షణ అందించనున్నట్లు కలెక్టర్ వివరించారు. ముఖ్యంగా సిఎంఎంఎస్ యాప్ ద్వారా ఎన్యుమరేటర్లకు ఆర్డర్లు జారీ చేయడం, బ్లాక్‌ల విభజన, డేటా నమోదు విధానం వంటి కీలక అంశాలపై రాష్ట్ర స్థాయి బృందం ప్రత్యక్షంగా శిక్షణ అందించనుందని కలెక్టర్ తెలిపారు.జనగణన వంటి జాతీయ ప్రాధాన్యత కలిగిన కార్యక్రమం విజయవంతం కావాలంటే అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి, శిక్షణలో చురుకుగా పాల్గొనాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# ప్రజా ఫిర్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండండి

**రీఓపెన్ అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించండి**

**పిజిఆర్ఎస్‌లో 311, రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 176 అర్జీల స్వీకరణ**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల, బ్యూరోఫిబ్రవరి 23 (రిపబ్లిక్ న్యూస్):**
ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆమె అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలు ప్రభుత్వంపై నమ్మకంతో తమ సమస్యలను సమర్పిస్తారని, వాటి పరిష్కారంలో నిర్లక్ష్యం చోటుచేసుకోకూడదన్నారు. ప్రస్తుతం 53 దరఖాస్తులు ఇంకా ఓపెన్ చేయలేదని, వాటిని తక్షణమే పరిశీలించాలని సూచించారు. అర్జీదారుల అసంతృప్తి కారణంగా 283 దరఖాస్తులు రీఓపెన్ అయ్యాయని, అలాంటి అర్జీలపై సంబంధిత శాఖాధికారులు ప్రత్యేక దృష్టి సారించి సంతృప్తికర పరిష్కారం అందించాలని ఆదేశించారు. ఇంకా 2,455 దరఖాస్తులు పరిష్కార దశలో ఉన్నాయని, నిర్ణీత గడువులోగా వాటిని పూర్తిచేయాలని స్పష్టం చేశారు. ప్రజా ప్రతినిధుల ద్వారా వచ్చిన అర్జీలను కూడా అదే ప్రాధాన్యతతో పరిష్కరించడం అధికారుల బాధ్యత అని తెలిపారు.



**పీజీఆర్ఎస్‌లో స్వీకరించిన ముఖ్య అర్జీలు**

మిడ్తూరు మండలం మంచాలకట్ట గ్రామానికి చెందిన కె. రమణా రెడ్డి, సర్వే నం. 485లో ఉన్న తన 7 ఎకరాల భూమిలో 4 ఎకరాలపై విద్యుత్ తీగలు ఏర్పాటు చేయడంతో తగిన నష్టపరిహారం అందలేదని కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.
మహానంది మండలం గాజులపల్లె గ్రామానికి చెందిన సంగిరెడ్డి శివమ్మ, సర్వే నం. 119, 120లలో ఉన్న 2.50 ఎకరాల భూమికి భర్త మరణించిన నేపథ్యంలో తన పేరుపై పట్టాదారు పాసుపుస్తకం మంజూరు చేయాలని అభ్యర్థించారు.
సిరివెళ్ల మండలం మహాదేవపురం గ్రామానికి చెందిన ముల్లా మహబూబ్ బీ, సర్వే నం. 526/2ఎలో ఆన్‌లైన్‌లో భూవిస్తీర్ణం తక్కువగా నమోదైన విషయాన్ని సరిదిద్దాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు.ఈ కార్యక్రమంలో మొత్తం 311 మంది అర్జీదారులు తమ సమస్యలను నమోదు చేసుకున్నారు. స్వీకరించిన అర్జీలన్నింటినీ సంబంధిత శాఖలకు ఎండార్స్ చేస్తూ, నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.



**రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 176 అర్జీలు**

భూ సంబంధిత సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్స్ సమర్థవంతంగా పనిచేస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. గ్రామస్థాయిలోనే సమస్యలను పరిశీలించి వేగంగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా మొత్తం 176 అర్జీలు స్వీకరించబడినట్లు వివరించారు. వాటిలో రెవెన్యూ, గ్రామ, వార్డు సచివాలయ సేవలకు సంబంధించినవి – 5, అడంగల్ సవరణలు – 59, చుక్కల భూముల క్రమబద్ధీకరణ మరియు 22-ఎ భూములు – 13, అసైన్డ్ భూములు మరియు భూఆక్రమణలు – 33, రెవెన్యూ కోర్టు విచారణలు మరియు ఆర్ఓఆర్‌కు సంబంధించినవి – 26, సర్వే మరియు రీ-సర్వే అంశాలు – 38, దేవాదాయ మరియు వక్ఫ్ భూములు – 2 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు.


# అక్షరశాతం పెంపు దిశగా సమగ్ర చర్యలు

**మే 28 ప్రీఫైనల్ పరీక్షకు వంద శాతం మహిళల హాజరు లక్ష్యం**

**ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రోటోకాల్ తప్పనిసరి**

**మార్చి 1న జిల్లా సర్వసభ్య సమావేశానికి అధికారులు సిద్ధంగా వుండాలి**

**నంద్యాల, బ్యూరోఫిబ్రవరి 23 (రిపబ్లిక్ న్యూస్)**
జిల్లాలో అక్షరశాతాన్ని గణనీయంగా పెంచేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో నిర్వహించిన ప్రజా పరిష్కార వేదిక అనంతరం అక్షరాంధ్ర కార్యక్రమం, ప్రభుత్వ కార్యక్రమాల్లో పాటించాల్సిన ప్రోటోకాల్ నియమాలు, అలాగే రానున్న జిల్లా సర్వసభ్య సమావేశంపై ఆమె సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అక్షరాంధ్ర కార్యక్రమం ద్వారా అక్షరాస్యతను విస్తృత స్థాయిలో పెంచేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు. జిల్లాలో మొత్తం 1,00,686 మంది మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దే లక్ష్యాన్ని నిర్దేశించామని తెలిపారు. ఇందులో డిఆర్డిఏ ద్వారా 50,000 మంది, డ్వామా ద్వారా 25,686 మంది, మెప్మా ద్వారా 25,000





మంది మహిళలను చేర్చేలా ప్రణాళిక రూపొందించామని వివరించారు. ప్రతి వాలంటీర్‌కు కనీసం 10 మంది మహిళలను అనుసంధానం చేసి వారికి అవసరమైన శిక్షణ అందించాలన్నారు. ముఖ్యంగా పొదుపు సంఘాల మహిళలకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి, మే 28న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్న ప్రీఫైనల్ పరీక్ష (ఐదవ మోడల్ పేపర్)కు వంద శాతం హాజరు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రోటోకాల్ తప్పనిసరి**

జిల్లాలో నిర్వహించే అన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రోటోకాల్ నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. శిలాఫలకాలు ఏర్పాటు చేసే సందర్భంలో హోదాల ప్రాధాన్యతను అనుసరించి వివరాలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓఎంఎస్ నెం.520, తేది 01-07-2013లో పేర్కొన్న మార్గదర్శకాలను కచ్చితంగా అనుసరించాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో ఇటువంటి కార్యక్రమాల నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.జిల్లా సర్వసభ్య సమావేశానికి సిద్ధం కావాలి.అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో మార్చి 1న కర్నూలు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్, విద్యా శాఖ, పౌర సరఫరాల శాఖలకు సంబంధించిన అంశాలపై సమీక్ష జరుగుతుందని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు పూర్తి వివరాలతో, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ప్రజాప్రతినిధులు లేవనెత్తే అంశాలపై స్పష్టమైన వివరణ ఇవ్వడానికి అధికారులు సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా, ఈ నెల 28న నిర్వహించనున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి అన్ని శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రాము నాయక్, వయోజన విద్య సంక్షేమ శాఖ ఉపసంచాలకులు చంద్రశేఖర్, డిఎల్డిఓ శివారెడ్డి, మున్సిపల్ కమిషనర్ శేషన్న తదితరులు పాల్గొన్నారు.

# డాక్యుమెంట్ అప్‌లోడింగ్ లో వేగం పెంచండి

## ఏకీకృత కుటుంబ సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా





**నంద్యాల, బ్యూరోఫిబ్రవరి 23 (రిపబ్లిక్ న్యూస్)**
జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యత అంశాల అమలులో అధికారులు మరింత బాధ్యతతో, వేగవంతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఈపిటీఎస్ అప్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రతి సోమవారం ప్రత్యేకంగా ఈ అంశంపై సమీక్షిస్తానని అధికారులకు సూచించారు. డాక్యుమెంట్ సబ్మిషన్ లక్ష్యాన్ని 13 లక్షల నుండి 15 లక్షలకు పెంచినట్లు తెలిపారు. పెరిగిన లక్ష్యాన్ని సాధించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, ప్రతి మండల స్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఏకీకృత కుటుంబ సర్వే పూర్తి చేయడానికి ఈ నెల 28 చివరి తేదీగా నిర్ణయించబడిందని పెండింగ్ లో ఉన్న లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకుని ఆ మేరకు పూర్తిచేయాలని కలెక్టర్ఆదేశించారు. గడువు లోపు సర్వే పూర్తి చేసి వివరాలను సమగ్రంగా అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు సంబంధించి పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేసి ప్రశాంత వాతావరణం నెలకొల్పాలని సూచించారు. విద్యార్థులకు తాగునీరు, పారిశుధ్యం, బస్సు సౌకర్యాలు వంటి మౌలిక సదుపాయాలు సరైన రీతిలో కల్పించాలన్నారు. పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లను అనుమతించవద్దని స్పష్టంగా ఆదేశించారు .ఉద్యోగుల నైపుణ్యాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఐ జి ఓ టి కోర్సులను ఏర్పాటు చేసిందని....ప్రతి ప్రభుత్వ ఉద్యోగి కనీసం 40 ఐ జి ఓ టిఆన్‌లైన్ కోర్సులను పూర్తి చేసి సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ శాఖల ద్వారా అందుబాటులో ఉన్న వాట్సాప్ సేవలను ప్రజలకు విస్తృతంగా తెలియజేసి, ఎక్కువ మంది వినియోగించుకునేలా ప్రచారం చేయాలని అధికారులకు సూచించారు. అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లకు సంబంధించి 3,330 ఖాతాలు ఈ కేవైసీ ప్రక్రియ చేయాల్సి ఉందని ఈ నెల 27వ తేదీలోగా పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ లక్ష్యాలను సమయపాలనతో పూర్తి చేసి, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# ఇంటర్ పరీక్షలకు కట్టుదిట్టమైన బందోబస్తు

**నంద్యాల ఫిబ్రవరి 23, (రిపబ్లిక్ న్యూస్):**
నంద్యాల జిల్లాలో సోమవారం నుండి ప్రారంభమైన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సందర్భంగా జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు అన్ని పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.అన్ని కేంద్రాల వద్ద 144వ అధికరణం అమలు చేస్తూ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. విద్యార్థులు సెల్ ఫోన్లు, స్మార్ట్ గడియారాలు తదితర ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురాకుండా క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు.నంద్యాల ఉపవిభాగ అదనపు



పోలీసు అధికారి ఎం. జావళి పరీక్షా కేంద్రాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లు పరిశీలించారు. అక్రమ చర్యలకు తావులేకుండా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ దుకాణాలను మూసివేసి, డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా ఏర్పాటు చేశారు.



పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సాగేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com